దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States


కేంద్ర కార్మిక క్రీడల శాఖమంత్రి మన్సుఖ్ మండవీయతో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
-న్యూఢిల్లీ,జూలై 16 (వార్తాప్రభ) :

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 126 | ది. 17-7-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 126 | Date : 17-7-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |

## కృష్ణా, గోదావరి జలాలు...బనకచర్లపై కమిటీ
### తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో నిర్ణయం

- జల్‌శక్తి శాఖ మంత్రి సారథ్యంలో గంటన్నర పాటు సమావేశమైన తెలుగు రాష్ట్రాల సీఎంలు
- సాగునీటి ప్రాజెక్టులపై ఢిల్లీలో కీలక సమావేశం





**న్యూఢిల్లీ,జూలై 16 (వార్తాప్రభ) :** శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాలని ఇద్దరు సీఎంలు నిర్ణయించారు. కృష్ణా బోర్డు అమరావతిలో, గోదావరి బోర్డు హైదరాబాద్‌లో ఉండేలా సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కృష్ణా, గోదావరి జలాలు, బనకచర్లపై కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదాలపై చర్చించేందుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సారథ్యంలో జరిగిన ఈ భేటీ గంటన్నర పాటు జరిగింది. భేటీ ప్రారంభంలో సీఆర్ పాటిల్‌తో పాటు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు పరస్పరం గౌరవంగా షేక్హ్యాండ్ ఇచ్చు కున్నారు. కృష్ణా, గోదావరి జలాలు, బనకచర్లపై సాంకేతిక నిపుణులు, అధికారులతో కమిటీ ఏర్పాటుకు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సోమవారంలోగా కమిటీ ఏర్పాటు చేయనున్నారు. అలాగే రిజర్వాయర్ల వద్ద టెలీమెట్రీల ఏర్పాటుకు కూడా సమావేశంలో ఇరువురు ముఖ్యమంత్రుల మధ్య అంగీకారం కుదిరింది. అవసరమైతే మరోసారి సమావేశం కావాలని కూడా నిర్ణయించారు. వీటితో పాటు శ్రీశైలం మరమ్మతులు, రక్షణ చర్యలపై ఇరువురు సీఎంలు చర్చించారు. జలాశయాన్ని కాపాడుకోవాలని నిర్ణయించారు. అలాగే కృష్ణా బోర్డును అమరావతిలో, గోదావరి బోర్డును హైదరాబాద్‌లో కొనసాగించాలన్న ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు.

**కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో సమావేశం అజెండా :** ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుతో పాటు తెలంగాణ ప్రతిపాదించిన 13 అంశాలపై ఈ భేటీలో చర్చించారు. ఇరు రాష్ట్రాల ప్రతిపాదించిన అంశాలను కేంద్ర ప్రభుత్వం సమావేశం అజెండాలో చేర్చింది. ఈ భేటీకి ఏపీ, తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, నీటి పారుదల శాఖ కార్యదర్శులు, పలువురు ఇంజినీర్లు హాజరయ్యారు.

**అధికారిక నివాసాల్లో సమీక్ష :** సమావేశానికి ముందు ఆయా రాష్ట్రాల అధికారులతో ముఖ్యమంత్రులు సమావేశమయ్యారు. సమావేశంలో లేవనెత్తాల్సిన అంశాలు, సాంకేతికంగా ఇవ్వాల్సిన సమాధానాలపై చర్చలు జరిపారు. సీఎంలు ఢిల్లీలోని తమ తమ అధికారిక నివాసాల్లో సుమారు గంటన్నరపాటు సీఎస్‌లు, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

**బనకచర్లపై కమిటీ ఏర్పాటు :** గోదావరి, కృష్ణా జలాల గురించి చర్చించినట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని, రిజర్వాయర్ల నుంచి కాలువల్లోకి వెళ్లేచోట్ల టెలీమెట్రీల ఏర్పాటుకు అంగీకారించినట్లు తెలిపారు.

## సాస్కి కింద రాష్ట్రానికి రూ.10,000 కోట్లు ఇవ్వండి

- రెవెన్యూ లోటు భర్తీ చేయండి
- కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి



**ఢిల్లీ, జూలై 16 (వార్తాప్రభ) :** రాష్ట్రాల మూలధన పెట్టుబడులకు అందించే ఆర్థిక సాయం పథకం సాస్కి కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ. 10,000 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. బుధవారం రెండో రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రం అందించారు. 16వ ఆర్థిక సంఘానికి రెవెన్యూ లోటును భర్తీ చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం ఇచ్చిన వినతిని అంగీకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. విభజన కారణంగా రాష్ట్రం ఇప్పటికీ ఆర్థిక వనరుల లోటును ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి వివరించారు.

**గ్రాంటుగా అమరావతికి రెండో విడత సాయం :** అమరావతి నిర్మాణానికి మొత్తం రూ.79,280 కోట్ల నిధులు అవసరం కాగా, ప్రస్తుతం రూ.44,351 కోట్ల విలువైన పనులు ప్రారంభించామని నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వీటికి సంబంధించి ఇప్పటికే రూ.26,000 కోట్ల నిధులు సమీకరించనట్టు వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి ఇంకా నిధుల అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు. అమరావతికి రెండో విడతగా ఇచ్చే నిధులను గ్రాంటు రూపంలో ఇవ్వాలని కోరారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న కేంద్రానికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రంలో "తెలంగాణ విశ్వవిద్యాలయం" అగ్రభాగాన ఉంది
### -గవర్నర్ మరియు చాన్స్ లర్ జిష్ణుదేవ్ వర్మ





**హైదరాబాద్,జూలై 16 (వార్తాప్రభ) :** తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మకమైన రెండవ స్నాకోత్సవం విశ్వవిద్యాలయ క్రీడా మైదానం లో గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ చాన్స్ లర్ శ్రీ విష్ణుదేవ్ వర్మ కి ఏడవ పటాలపు గాడ్ ఆఫ్ హెూనర్ టీం మరియు బ్యాండ్ టీంఆర్ ఎస్ఐ కొమ్ము శ్రీకాంత్ ఆధ్వర్యంలో గౌరవ వందనం తో ప్రారంభ మైంది. ఈ సందర్భంగా గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ కులపతి మాన్య జిష్ణుదేవ్ వర్మ సనాతకోత్సవాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రం పేరుతో ఏర్పాటుచేసిన తెలంగాణ విశ్వవిద్యాలయానికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని గర్వంగా చెప్తున్నానని తెలిపారు. చైతన్యవంత మైన ఈ మట్టిలోని ప్రజల ఆకాంక్షలు, సామర్థ్యాలు విశ్వవిద్యాలయ అభివృద్ధిలో స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ విశ్వవిద్యాలయం సాధించిన విజయాలు, విశేషమైన ప్రగతిపూర్వకమైన సంఘటనలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. 2006లో ఆరు కోర్సులతో ప్రారంభమై నేడు ఏడు విభాగాలలో 24 ఉపవిభాగాలుగా, 31 కోర్సులతో బిక్నూరు, సారంగపూర్ క్యాంపస్లతో సహా ఇక్కడ ప్రధాన క్యాంపస్ లో విద్యా వికాసం చెందడం ఆనందంగా ఉందని తెలిపారు. గడిచిన 19 సంవత్సరాల కాలంలో ఇక్కడి అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకుల ఉమ్మడి కృషి అంకితభావం ప్రతిబింబిస్తుం దన్నారు. స్నాతకోత్సవ ఏర్పాట్లు కేవలం విద్యాపరమైన లక్ష్యసాధన మాత్రమే కాదని విశ్వవిద్యాలాయంలో నాణ్యమైన, సాంకేతిక విద్య, ఉపాధి కల్పించే భవిష్యత్ ప్రయాణానికి మార్గాన్ని నిర్దేశిస్తుందన్నారు. 2023 - 24 రాష్ట్ర ఆర్థిక సర్వే ప్రకారం 51 శాతం పట్టభద్రులు దేశానికి నైపుణ్యాల కొరత తీరుస్తూ ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. ఈ విశ్వవిద్యాలయం అనేకమైన, ఆశాజనకమైనటువంటి పారిశ్రామిక విద్యాపరమైన సంబంధాలతో ముందుకు పోవడం స్వాగతించాల్సిందన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చెప్పినట్లు విద్య యొక్క అంతిమ లక్ష్యం సృజనాత్మకమైన మానవుని తయారు చేయడంతో పాటు , ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ చారిత్రాత్మకమైన అభివృద్ధిని స్పృశించడం అని పేర్కొన్నారన్నారు. ఈ సందర్భంగా కొఠారి కమిషన్ లో చెప్పినట్లుగా దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్దపడుతుందనేది విశ్వవిద్యాలయ విజయాలు రుజువు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అతిథిగా హాజరైన రసాయన శాస్త్ర సాంకేతిక సంస్థ మాజీ డైరెక్టర్ ఆచార్య శ్రీవారి చంద్రశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం నుండి బయటకు వెళ్లిన ప్రతి విద్యార్థికి ఆందోళనతో పాటు అవకాశాలు కనిపిస్తాయన్నారు. యువత ఆందోళన చెందకుండా అవకాశాల వైపు పరిగెత్తాలన్నారు. వర్తమాన కాలంలో అనేక అవకాశాలతో విద్యార్థులు తమ నైపుణ్యాలను, కౌశలాలను, అభిరుచులను ఉపయోగించుకొని అనేక రకాలుగా స్థిరపడే అవకాశం ఉందన్నారు. వారి వారి శక్తి సామర్థ్యాల మేరకు, అభిరుచి మేరకు కొందరు పరిశోధకులుగా, మరికొందరు పారిశ్రామికవేత్తలుగా, వ్యవస్థాపకులుగా, ప్రజాసేవకులుగా, విద్యావేత్తలుగా ఉన్నత ఉన్నతంగా స్థిరపడుతున్నరన్నారు. విద్యార్థులు ముఖ్యంగా గుర్తుంచుకో వలసింది జీవితమనేది పందెం లాంటిది కాదని.. ఇది ఒక ప్రయాణం మాత్రమేనని గుర్తు చేశా అన్నారు. ఈ ప్రయాణానికి సమయస్ఫూర్తి, లోతైన అధ్యయనం తో పాటు తీసుకునే నిర్ణయాలు మీద భవిష్యత్ నిర్ణయం జరుగుతుందని తెలిపారు. వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఈ ఆయాదగిరిరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న కోర్సుల వివరాలతో పాటు అవస్థాపన సౌకర్యాలను సమగ్రంగా తెలియజేసారు. విశ్వవిద్యాలయంలో సమీప భవిష్యత్తులో ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పరిపాలనా భవనము 500 మంది విద్యార్థినిలకు అన్ని రకాల వసతులు ఉండే విధమైన బాలికల హాస్టల్ ను, వెయ్యి మంది కెపాసిటీతో ఉండే ఆడిటోరియం అన్ని హంగులతో క్రీడా మైదానం అభివృద్ధి లాంటి భవిష్యత్ ప్రణాళికలను తెలియజేశారు. విశ్వవిద్యాలయం విస్తరణలో భాగంగా విశ్వవిద్యాలయ పరిధిని నిజామాబాదు కామారెడ్డి నుండి ఆదిలాబాద్ నిర్మల్ జిల్లాలకు విస్తరించే కృషి చేస్తానన్నారు. ఈ విశ్వవిద్యాలయ మౌలికమైన అభివృద్ధి, ప్రజా ప్రతినిధులతో పాటు, బోధన బోధనేతర సిబ్బంది యొక్క కృషి మీదనే ఆధారపడుతుందని తెలియజేశారు. ఈ స్నాతకోత్సవంలో 15 విభాగాలలో 2014 నుండి 2023 వరకు 132 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందించినారు. 156 మంది పరిశోధకులకు డాక్టరేట్ పట్టాలని ఇచ్చారు. ఈ స్నాతకోత్సవంలో డీన్స్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, ప్రొఫెసర్ అపర్ణ, ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ లావణ్య, ప్రొఫెసర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవంలో ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, ప్రొఫెసర్ హారతి, ప్రొఫెసర్ నాగరాజు, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ విద్యావర్ధిని, ప్రొ అరుణ ప్రొఫెసర్ నాగరాజు పాత, పి ఆర్వో డైరెక్టర్ డా. ఏ పున్నయ్య లతో పాటు బోధన బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయమే మధ్యవర్తిత్వం



సభను ఉద్దేశించి మాట్లాడుతున్న 12 అదనపు జిల్లా జడ్జి శ్రీ ఎం సునీల్ కుమార్



బైక్ ర్యాలీ లో పాల్గొన్న 13 వ అదనపు జిల్లా జడ్జి శ్రీ డి శేషయ్య , చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శ్రీమతి బి రాధా రాణి, 7 వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్రీ సి హెచ్ ఎల్ శ్రీనివాసరావు మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదులు

**విజయవాడ, జూలై 16 (వార్తాప్రభ) :** ది బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ న్యాయసేవాధికార సంస్థ మరియు సుప్రీంకోర్టు మీడియేషన్ & కన్సల్టేషన్ ప్రాజెక్ట్ కమిటీ వారి ఆదేశానుసారం రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా న్యాయసేవాధికార సంస్థ వారు జులై 1 నుండి 90 రోజులపాటు మీడియేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జులై 16న బెజవాడ బార్ అసోసియేషన్ లో న్యాయవాదులకు, సుప్రీమ్ కోర్టు మధ్యవర్తిత్వ గైడెన్స్ తెలియపరచడం కోసం రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ ఎ సత్యానంద్ గారు, ది బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ కె బాషా ఆధ్వర్యంలో ప్రత్యేక సభ జరిగింది. ఈ సభలో 12 వ అదనపు జిల్లా జడ్జి శ్రీ ఎం సునీల్ కుమార్ గారు మాట్లాడుతూ కోర్టు తీర్పుకి మీడియేషన్ తీర్పుకు చాలా తేడా ఉందని, కోర్టు తీర్పులో ఒకవైపు గెలుపు.. ఒక వైపు ఓటమి ఉంటుందని అదే మధ్యవర్తిత్వంలో ఐతే ఇరువురికి విజయం ఉంటుందన్నారు. అదేవిధంగా ఇది ఎంతో మంచి ఉద్దేశ్యంతో "నేషనల్ సర్వీసు అథారిటీ" వారు సూచించినందున కక్షిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మీడియేషనర్ అయిన వేముల హాజరతయ్య గుప్తా, వి రాజారత్నం, పి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా ది బెజవాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె వి రంగారావు, 13 వ అదనపు జిల్లా జడ్జి శ్రీ డి శేషయ్య గారు, చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శ్రీమతి బి రాధా రాణి గారు, 7 వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్రీ సి హెచ్ ఎల్ శ్రీనివాసరావు గారు మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదులు సాయంత్రం 5 గంటలకు కోర్టు ప్రాంగణం నుంచి బందర్ రోడ్డు పిడబ్ల్యుడి గ్రౌండ్, సి పి ఆఫీస్ మీదగా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ మీడియేషన్ యొక్క ఆవశ్యకతను తెలియపరుస్తూ నినాదాలు చేశారు.

**CHANGE OF NAME**

I, **KYLA VELANGINI** (Old Name) D/O K. Chinna,Guntupalli, Ambedkar nagar,VTC, guntupalli, NTR, D.NO 8-96/2,AP. I have changed my Name as **KAILA MANJULA**(as per SSC)( New Name)D/O KAILA CHINNA.Hear after my name is known as **KAILA MANJULA** (New Name).

### ప్రసన్నకుమార్ రెడ్డిపై చర్యలు తీసుకుంటున్నాం: హెూంమంత్రి అనిత

**అమరావతి,జూలై 16 (వార్తాప్రభ) :** వైసీపీ అధినేత జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించడం లేదని ఏపీ హెూంమంత్రి అనిత మండిపడ్డారు. జగన్ నుంచే ప్రసన్నకుమార్ రెడ్డి నేర్చుకున్నారని... మహిళా (ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి) నేతపై ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను న్యాయస్థానాలు కూడా తప్పుపట్టాయని చెప్పారు. ప్రసన్నపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రసన్న తీరును జగన్ తప్ప ఎవరూ సమర్థించడం లేదని అనిత విమర్శించారు.

## సుభాష్ నగర్ లో భారీగా అక్రమ షెడ్ల నిర్మాణాలు

- ఏడు నెలల్లోనే 70 కి పైగా అక్రమ షెడ్ల నిర్మాణం
- షెడ్డు కు లక్ష కొట్టు నిర్మాణం కట్టు
- పట్టణ ప్రణాళిక, హైడ్రా అధికారులు ఉన్నా లేనట్టే
- అంతా తామై నడిపిస్తున్న కింది స్థాయి సిబ్బంది
- ఉన్నత స్థాయి అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవాల్సిందిగా కోరుతున్న స్థానికులు











**కుత్బుల్లాపూర్,జూలై 16 (వార్తాప్రభ) :** జిహెచ్ఎంసి పట్టణ ప్రణాళిక అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం వెరసి అక్రమ షెడ్ల నిర్మాణం, అక్రమ షెడ్ల నిర్మాణాలకు కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 సుభాష్ నగర్ డివిజన్ అడ్డాగా మారింది. అడిగే వారు లేక అక్రమ షెడ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో అక్రమార్కుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. అక్రమ నిర్మాణాలు జరగకుండా చూసుకో వాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమ షెడ్లకు ఆజ్యం పోస్తున్నారు. సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని మయూరి బార్ వెనుక భాగంలో ఎలాంటి అనుమతి లేకుండా భారీ అక్రమ షెడ్లు నిర్మాణం జరుగుతున్నప్పటికీ అధికారుల మౌనం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ఏడు నెలల నుండి 70 కి పైగా యదేచ్ఛగా అక్రమ షెడ్లను నిర్మిస్తున్నప్పటికీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు సామాన్యుల ఇళ్ల నిర్మాణాలను కూల్చేస్తున్నారు కానీ, డబ్బు, అధికార బలం ఉన్న నిర్మాణాదారుల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇన్ని అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్న చర్యలు తీసుకోని అధికారుల పనితనం ఇట్టే అర్థమవుతుంది. ఇది అధికారుల పర్యవేక్షణలోపమా? లేక నిర్లక్ష్యమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ పర్యవేక్షణ లోపం నిర్లక్ష్యం కాకుండా అధికారులకు భారీ ఎత్తున ముడుపులు ఏమైనా అందుతున్నాయా అనే అనుమానాలు లేకపోలేదు, ఇక్కడ షెడ్డు నిర్మించాలంటే ఒక్కో షెడ్డు నిర్మాణానికి అధికారులకు అక్షరాల లక్ష సమర్పించుకోవాల్సిందేనని వినికిడి. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన అధికారులే ఇలా ముడుపులకు తెగబడితే ఇక ప్రభుత్వ ఖజానా నిండినట్టే, అధికారులకు తమకిచ్చే ప్రభుత్వ జీతానికన్నా తమకందె ముడుపులని ఎక్కువ గడిస్తున్నారు. ఇంత జరుగుతున్న పై స్థాయి అధికారులు గానీ, హైడ్రా గాని స్పందించిన దాఖలాలు లేవు ఇప్పటికైనా పట్టణ ప్రణాళిక అధికారులు, హైడ్రా అధికారులు స్పందించి అక్రమ షెడ్ల నిర్మాణాలను కూల్చివేసి, నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మాధవపట్నంలో ఉచిత వైద్య శిబిరం






**కాకినాడ/మాధవపట్నం,జూలై 16 (వార్తాప్రభ) :** పెద్దాపురం నియోజకవర్గంలో సామర్లకోట మండలం మాధవ పట్నం గ్రామంలో వైఎస్ఆర్ కాలనీ అంగన్వాడి స్కూల్ ఎదురుగా కేర్ అండ్ సర్వీస్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విజయలక్ష్మి హాస్పిటల్ ( పెద్దాపురం) వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం జరిగింది. డాక్టర్ విజయలక్ష్మి రోగులను వారి సమస్యలను అడిగి తెలుసుకొని బిపి, షుగరు,ఇతర స్త్రీ,చిన్న పిల్లల సమస్యలను పరీక్షించి డాక్టర్. గద్దేపల్లి.సాయి దుర్గా దంత వైద్య చికిత్స సేవలు అందజేసి ఉచితంగా మందులు ఇచ్చి ఆరోగ్య సూత్రాలు చెప్పడం జరిగింది. అతిథులుగా బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకె వెంకటేష్ బాబు హాజరయ్యారు. ట్రస్టు చైర్మన్ జాన్ సుదర్శన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పలు ఏజెన్సీ ప్రాంతాల పేదవారికి ఎక్కడ వైద్యం అందకపోయినా అక్కడ మా ట్రస్టు పేదవారి కొరకు పని చేస్తుందని జాన్ సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి 120 మందికి పైగా వృద్ధులు, చిన్నపిల్లలు, మాధవపట్నం గ్రామ ప్రజలు వైద్య చికిత్స సేవలు అందుకుని ఉచితంగా మందులు ఎవ్వడం జరిగింది. కేర్ అండ్ సర్వీస్ చారిటబుల్ ట్రస్టు వారి సిబ్బంది, కే. సూరకర్తణ (శ్రీ విజయలక్ష్మి హాస్పిటల్), కే.సింహాద్రి (జిల్ ఎస్సీ,ఓ చైర్మన్),జి.జాన్సన్ , ఎం.సత్తిబాబు, ఎం.సునన్న , పి.సుజాత,తదితరులు పాల్గొన్నారు.

# దళారీ వ్యవస్థను సహించేది లేదు..

● రైతుబజార్లలో అవకతవకల ఆనవాళ్లు కనిపిస్తే కఠిన చర్యలు ● పూర్తి పారదర్శకతతో వినియోగదారులకు సేవలందించాల్సిందే ● గాంధీనగర్ రైతుబజార్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,జూలై 16 (వార్తాప్రభ) :** రైతుబజార్లలో దళారీ వ్యవస్థతో పాటు ఎలాంటి అవకతవకల ఆనవాళ్లు కనిపించినా సహించేది లేదని.. పూర్తి పారదర్శకతతో వినియోగదారులకు రైతు బజార్లు సేవలందించాల్సిందేనని, ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. బుధవారం ఉదయం కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ గాంధీనగర్ సాంబమూర్తి రోడ్డు రైతు బజారును ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయల విక్రయ స్టాళ్లను పరిశీలించి, ధరల పట్టికలను పరిశీలించారు. వినియోగదారులతో మాట్లాడి రైతు బజారు ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఎస్టేట్ అధికారి విధుల్లో లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. దివ్యాంగ కేటగిరీలో ఓ వ్యక్తికి స్టాల్‌ను కేటాయించగా ఆ స్టాల్‌లో వేరొకరు ఉండటంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను నిర్దేశ రేట్ల ప్రకారం అందించాలని, స్టాళ్ల నిర్వాహకులు వినియోగదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. ఎవరికి కేటాయించిన స్టాళ్లను వారే నిర్వహించాలని, మధ్యవర్తులు, దళారులు తిష్ట వేస్తే సహించేది లేదని, రైతు బజార్ల స్ఫూర్తికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. స్టాల్‌ను ఏ కేటగిరీ కింద కేటాయించారు? ఎవరికి కేటాయించారు? తదితర వివరాలతో కూడిన బోర్డును స్టాల్‌లో ప్రదర్శించాల్సిందేనని, కూరగాయల ధరల వివరాల బోర్డ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం కనిపించినా, రైతు బజార్ల సేవల విషయంలో పారదర్శకత లోపించినా ఎస్టేట్ అధికారులను సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రైతు బజార్లు లోపల, బయట ఎక్కడ పాలిథీన్ సంచులు కనిపించినా అందుకు ఎస్టేట్ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, వినియోగదారులు క్లాత్ లేదా జ్యూట్ బ్యాగులు ఉపయోగించేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ప్లాస్టిక్ విచ్చలవిడి వినియోగంతో పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలుగుతుందని, ప్లాస్టిక్ వినియోగం దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు.

# పేద విద్యార్థిని కి చదువు నిమిత్తం సాయం అందజేత




**పెడన,జూలై 16 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కార్యాలయంలో కమీషనర్ చావలి సునీల్ ఛాంబర్ నందు గుంటూరు జిల్లాకు చెందిన సాయి లక్ష్మి అనే పేద విద్యార్థినికి సునీల్ మచిలీపట్నం చెందిన ఆకూరి వీరరాజు వారి కుమార్తె ఆకూరి శ్వేత సహకారంతో రూ. 20 వేల రూపాయలు ఆర్థిక సాయం గురువారం అందించడం జరిగింది. సాయి లక్ష్మి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. ఈ మధ్య కాలంలోనే విద్యార్థిని తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించడంతో కుటుంబం ఆర్థికంగా వెనుకబడింది. విద్యార్థిని చదువు నిమిత్తం ప్రథమ సంవత్సరం ఫీజుకు అయ్యే ఖర్చు రూ. 20 వేలను సహాయం గా అందించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని కమీషనర్ చావలి సునీల్ తెలిపారు.

# అప్పులు చేసి అదృశ్యమైన వ్యక్తి దొరికాడు

## -పోలీసుల అదుపులో ఇందుర్తి

**జి.కొండూరు,జూలై 16 (వార్తాప్రభ) :** పొరుగు గ్రామం నుంచి వచ్చి పదేళ్లుగా నివాసం ఉంటూ గ్రామస్తులను నమ్మించి భారీ మొత్తంలో అప్పులు తీసుకొని అదృశమైన వ్యక్తిని ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండల పరిధిలోని దుగ్గిరాలపాడు గ్రామానికి చెందిన ఇందుర్తి సత్యనారాయణ పదేళ్ల కిందట గంగినేని గ్రామానికి వచ్చి టైలరింగ్ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్య మృతిచెందగా, ముగ్గురు కుమారులు ఉన్నారు. వీరిలో ఇద్దరు కుమారులు హైదరాబాద్ లో ఉద్యోగాలు చేస్తుండగా మరో కుమారుడు తండ్రికి తోడుగా గంగినేని గ్రామంలోనే నివాసం ఉంటూ ఇటీవల గ్రామం నుంచి వెళ్లిపోయాడు.ఇదిలా ఉంటే సత్యనారాయణ గంగినేని గ్రామంలో టైలరింగ్, చిట్టీల వ్యాపారంతోపాటు హార్డ్వేర్ షాపును నిర్వహిస్తూ గ్రామస్తులతో నమ్మకంగా ఉండేవాడు.ఈ క్రమంలో గ్రామస్తుల నుంచి కొంతకాలంగా ఒకరికి తెలి యకుండా మరొకరి దగ్గర అప్పులు చేశాడు. గంగినేనిపాలెం గ్రామంలో సుమారు 70 మందితోపాటు దుగ్గిరాల పాడు, కొత్తపాలెం, సున్నంపాడు గ్రామాల్లో మరి కొంతమంది, బంధువుల నుంచి రూ. 1.5కోట్ల వరకు అప్పులు చేసినట్లు సమాచారం. **చిట్టీల నిర్వహణ పేరుతోనూ.....** సత్యనారాయణ చిట్టీల వ్యాపారం చేస్తూ లో రూ.6 లక్షల వరకు గ్రామస్తులకు బాకీ ఉన్నట్లు తెలిసింది.ముందస్తు వ్యూహంతో గ్రామస్తుల నుంచి భారీగా డబ్బులు తీసుకొని కనిపించకుండా పోయాడు.గ్రామస్తులకు అనుమానం వచ్చి సత్యనారాయణను ఫోన్లో సం ప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో చేసేది లేక హైదరాబాద్లో ఉంటున్న అతని ఇద్దరు కుమారులను సంప్రదించారు.వారు సైతం తమకు ఏమీ సంబంధంలేదని చెప్పడంతో బాధితులంతా జి.కొండూరు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించారు. పోలీసులు బాధితుల వివరాలను నమోదు చేసుకొని సత్యనారాయణ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.సాంకేతిక పరిజ్ఞానంతో విశాఖపట్నంలో ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు సోమవారం సత్యనారాయణ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

# పెరిగిన ఉష్ణోగ్రతలను సైతం లెక్కచేయని ఆర్డీవో కే మాధురి





**విస్సన్నపేట,జూలై 16 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గంలో పెరిగిన ఉష్ణోగ్రతలు సైతం లెక్కచేయకుండా విసన్నపేట మండలంలో వేమిరెడ్డిపల్లి, మండల కేంద్రంలో 22 ఏ భూములను ఆర్డిఓ కే మాధురి పరిశీలించారు . ఏపీ ప్రభుత్వం అర్హులైన పేదలకు అందించే మూడు సెంట్లు నివేశన స్థలాలు వారి సొంత ఇంటి కలల సహకారం చేసే లక్ష్యంలో భాగంగా గత ప్రభుత్వం ఇచ్చిన కాలనీలో మిగులు ప్లాట్లను పరిశీలించడం జరిగింది. కొండ పర్వ గిరిజన గురుకుల పాఠశాలను పరిశీలించారు సచివాలయాల ద్వారా దరఖాస్తులు చేసుకున్న అర్హులైన నిరుపేదలకు స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జీవో నెంబర్ 30 ప్రకారం ఆగస్టు 15 నాటికి డొంక పోరంబోకు స్థలాలలో నివాసముంటున్న అర్హులైన పేదలకు మూడు సెంట్లు స్థలాల లో ఉన్నవారికి ప్రభుత్వ పరంగా తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు చేతుల మీదుగా పట్టాలు అందించేందుకు శాఖపరంగా సర్వం సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మనమంతా పనిచేసేది ప్రజల కోసం

## -ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు,జూలై 16 (వార్తాప్రభ) :** తిరువూరు మున్సిపాలిటీలో 1,10వ సచివాలయాల్లో ఆకస్మికంగా మున్సిపల్ కమిషనర్ మనోజతో కలిసి తనిఖీ చేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అటెండెన్స్ వేసిన అనంతరం వెళ్లిపోయిన 6గురు సచివాలయ ఉద్యోగులు.. విధుల్లో బాధ్యత రహితంగా ఉన్న సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇస్తామన్న కమిషనర్ మనోజా. తిరువూరు నియోజక వర్గంలో ఉద్యోగులు ఎవరు కూడా విధుల్లో అలసత్వం చేయవద్దన్నా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రజలు వాళ్ళ సమస్యల పరిష్కారం కోసం మీకోసం వస్తారు ఆ సమయంలో ఉద్యోగులు లేకపోతే ఎలా! మనమంతా పనిచేసేది ప్రజలు కోసంమన్నారు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

# డా॥కొల్లూరి ఆధ్వర్యంలో పెడన ఆర్యవైశ్య రుద్ర భూమి పనులు వేగవంతం





**పెడన,జూలై 16 (వార్తాప్రభ) :** ఆర్యవైశ్య రుద్రభూమి (స్మశాన వాటిక) అభివృద్ధి పనులను పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ ఇప్పటివరకు 80 శాతం పనులు పూర్తయినవని జరిగిన అభివృద్ధి పనులలో మందిరం నిర్మాణం తో పాటు బాడీ ఫైర్ చేయుటకు ఫైర్ బిక్స్ తో కట్టిన దిమ్మ బయట ఫైర్ బిక్స్ తో కట్టిన మరో దిమ్మ ప్రహరీ గోడలు లోపలి భాగం ప్లాస్టింగ్ పనులు మొత్తం పూర్తయి రంగులు వేయడం పూర్తయిందని ప్రస్తుతం నాపరాయి ఫ్లోరింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని డా. కొల్లూరి తెలియజేస్తూ మిగిలిన అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని డా. కొల్లూరి తెలియజేశారు. ఆర్యవైశ్య రుద్రభూమి (స్మశాన వాటిక) ఏర్పడి నేటికీ 71 సంవత్సరాలు పూర్తయిందని ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి ప్రత్యేక ఆర్యవైశ్య రుద్రభూమి (స్మశాన వాటిక) ఒక్క పెడనలో ఉండడం విశేషమని డా. కొల్లూరి అన్నారు. ఆర్యవైశ్య రుద్రభూమి (స్మశాన వాటిక) అభివృద్ధి పనులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎంతో కృషి పట్టుదలతో దగ్గరుండి నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరిని పెడన పట్టణ మండల పరిసర ప్రాంతా ఆర్యవైశ్యులు అభినందిస్తున్నారు.

# ఆషాడ సారే అందించిన కనకదుర్గమ్మ భజన బృందం



**విస్సన్నపేట,జూలై 16 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని ద్వారకా నగర్ నందు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి భజన బృందం కనకదుర్గమ్మ తల్లి కి ఆషాడ సారే అందించారు.

# ఆరోగ్య విసన్నపేట కు శ్రీకారం

## -గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు



**విస్సన్నపేట,జూలై 16 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రాన్ని ఆరోగ్య విసన్నపేటగా చేస్తానని అందుకు తొలి అడుగు వరాహాల నియంత్రణ అని గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు మీడియా సమావేశంలో తెలియజేశారు. పందుల యజమానులు గ్రామాలకు దూరంగా వరాహాల ఫారాలను ఏర్పాటు చేసుకొని తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని విచ్చలవిడిగా వరాహాలు గ్రామాలలో తిరిగే విధానాన్ని నివారించాలన్నారు.

# పిల్లల ఆశ్రమంలో విద్యుత్ ఇన్వర్టర్ వితరణ



**గుంటూరు,జూలై 16 (వార్తాప్రభ) :** "సంఘ మిత్ర" మహమ్మద్ సిరాజుద్దీన్ సహాయ సహకారాలతో వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ మరియు శ్రీకృష్ణ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఏటుకూరు నందుగల అభినందన పిల్లల ఆశ్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు అవసరార్థం విద్యుత్ ఇన్వర్టర్ అందజేశారు మరియు ట్రస్ట్ సభ్యులు ఆనంగి కృష్ణ తేజ యాదవ్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్, స్నాక్స్ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు "సంఘ మిత్ర" మహమ్మద్ సిరాజుద్దీన్ పాల్గొని అక్కడి పిల్లలకు మోటివేషన్ స్పీచ్ తో పాటు గతంలో వారికి ఇచ్చిన మాట ప్రకారం 15 రోజుల్లో విద్యుత్ ఇన్వర్టర్ అందజేయడం మరియు పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం జరిగినది అన్నారు. ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ మాట్లాడుతూ సిరాజుద్దీన్ ఇచ్చిన మాట ప్రకారం ముందుగానే ఇన్వర్టర్ ముందుగానే అందజేయడం మరియు కీర్తిశేషులు పాశం రవీంద్ర యాదవ్ వర్ధంతి జ్ఞాపకార్థంగా పిల్లలకు చక్కటి భోజనం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. పిల్లలందరూ చక్కగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని భవిష్యత్తులో వారు సమాజానికి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్, కోనంకి మురళీ కృష్ణ యాదవ్, బొడ్డుపల్లి కోటేశ్వరరావు, జీవన్, చరణ్ తేజ, చంద్ర కిరణ్, బాల హనుమాన్ మరియు ఆశ్రమం నిర్వాహకులు నిర్మల్ కుమార్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# బిసి మహిళ హారికను అవమానించిన వారిపైచర్యలు తప్పవు



**పెడన,జూలై 16 (వార్తాప్రభ) :** రాజకీయంగా ఏ పార్టీలో ఉన్నా రౌడి రాజకీయం గ్రూపు రాజకీయం, చిల్లర రాజకీయం చేసిన చరిత్ర ఉప్పాల వంశంలోనే లేదు అని ఏపీ బీసీ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీనివాసరావు అన్నారు. ఉప్పాల రామ్ ప్రసాద్ దగ్గర నుంచి ఉప్పాల హారిక వరకు ఇటువంటి చరిత్రే లేదన్నారు. రాజకీయాల్లో ఎప్పటి నుంచో ఉన్నా కూడా ఏ నాడు మాట తప్పకుండా సంస్కారవంతమైన రాజకీయాలు చేస్తున్నారు ఉప్పల రాము వాళ్ళు సంపాదించినది పది మందికి పెట్టారు.. పది మంది వాళ్ల దగ్గర నుంచి దోచుకున్నారు కానీ వాళ్ళు ఏ నాడు ఒక రూపాయి ఒకరి దగ్గర తిన్నా దాఖలాలు లేవన్నారు అటువంటి వ్యక్తులు మీద దాడి చెయ్యటం అనేది అత్యంత దౌర్భాగ్యమైన చర్య దీనిని పార్టీలకు అతీతంగా కండించాలి.. ఎవరిమీదైనా దాడులు చేస్తాం మంచి మానవత్వం మాకు ఉండదు అంటే దానికి కూడా సిద్ధమే అన్నారు మంచితనం చాతకానితనం అనుకోకూడదు. హారిక కుటుంబం కోసం జగనన్న కోసం ఎంతవరకైనా నిలబడతాం.. పెడన నియోజకవర్గంలో ఉప్పాల రాము కుటుంబం కోసం ముందే ఉంటామని తుమ్మా అన్నారు.

# పులిగడ్డ టోల్ ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదం..

## -పాసింజర్ - ట్రక్ ఆటో ఎదురెదురుగా ఢీ.



**అవనిగడ్డ,జూలై 16 (వార్తాప్రభ) :** ఎదురుగా ఎదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీ కొట్టుకోవడంతో ఆరుగురికి గాయాలుకాగా ఒకరి పరిస్థితి విషమించటంతో మచిలీపట్నం తరలించారు. 216 జాతీయ రహదారిపై పులిగడ్డ వద్ద టోల్ ప్లాజా సమీపంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రదేశంలోనే గతంలో జరిగిన ప్రమాదంలో 6 నెలల పసిపాపతో సహా నలుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన మరువక ముందే అలాంటి మరో ఘటన జరగడం దురదృష్టకరం.బుధవారం జరిగిన ప్రమాదంలో ఆటోలు పల్టీలు కొట్టి తిరగబడగా పాసింజర్ ఆటోలో ప్రయాణిస్తున్న వారు విసిరేసి నట్లుగా చెల్లాచెదురుగా రోడ్డుపై పడడం ప్రమాద తీవ్రతను తెలియజేస్తుంది. ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదానికి కారణం అవుతున్న సమస్యను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఒడుగు తులసిరావు ప్రమాణ స్వీకారం...





**కృత్తివెన్ను,జూలై 16 (వార్తాప్రభ) :** మల్లేశ్వరం యార్డ్ చైర్మన్ గా ఒడుగు తులసిరావు బుధవారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. వైస్ చైర్మన్ గా భూపతి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లు అందరూ కూడా ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు. ఎన్నికైన వారందరికీ స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై నమ్మకంతో మార్కెట్ యార్డ్ చైర్మన్ బాధ్యతలు అప్పగించిన కృష్ణ ప్రసాద్కి తులసీరావు కృతజ్ఞతలు తెలియజేశారు

# టి జె పి యస్ కళాశాల క్రీడా కారిణి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



**గుంటూరు,జూలై 16 (వార్తాప్రభ) :** టి జె పి యస్ కళాశాల లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం (సి ఇ సి )చదువుతున్న యస్ కె పర్వీన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. ఈ నెల 12 వ తేది శనివారం నరసరావుపేట లో లేజర్ రన్ రాష్ట్ర స్థాయి పోటీలలో అండర్ 17 విభాగం లో తృతీయ స్థానం కైవసం చేసుకుంది. అదే విధంగా ఈ నెల 15 వ తేది ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో జిల్లా అథెలిటిక్స్ అసోసియేషన్(గుంటూరు) వారు నిర్వహించిన జిల్లా అథెలిటిక్స్ మీట్లో 100 మీటర్ల పరుగుపందెంలో తృతీయ స్థానం, 100 మీటర్ల హడిల్స్ లో ద్వితీయ స్థానం సాధించినట్లు చెప్పారు.అదే విధంగా ఈ నెల లో బీహార్ రాష్ట్రం లో పాట్నలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలియచేశారు.క్రీడా కారిణి ని కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండంట్ కె వి బ్రహ్మం అభినందించారు. చదువుతో పాటు క్రీడలలో రాణించే విద్యార్థులకు ఎల్లప్పుడూ కళాశాల ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో కళాశాల పి జి ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి, వ్యాయామ అధ్యాపకులు టి వాసుదేవ ర రావు, కోచ్ ఆర్ శివాజీ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# సూర్యారావుకు స్వామీజీ ఆశీస్సులు..



**కాకినాడ,జూలై 16 (వార్తాప్రభ) :** వారణాసి శ్రీశ్రీశ్రీ పరివ్రాజక అమృతానంద్ సరస్వతి స్వామీజీ తురగా సూర్యారావుకు ఆశీస్సులు అందజేశారు. వారణాసి తీర్థయాత్రలో భాగంగా సూర్యారావు దంపతులు స్వామి వారి ఆశ్రమం సందర్శించారు. స్వామిజీ శాలువా,రుద్రాక్ష మాల వేసి సత్కరించారు. అలాగే శేషు కుమారికి నూతన వస్త్రములు అందించారు. కంచి కామకోటి పీఠం హనుమాన్ ఘాట్ వారణాసిలో గురువుగారి ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో కేశవ ప్రగడ రాజశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

# అరాచక పాలనపై అవుట్ రైట్ పోరాటం!!

● హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడతాం ● బెదిరింపు చర్యలు, అక్రమ కేసులకు భయపడేది లేదు ● గులాబీ కండువాతో ప్రజలకు అండగా నిలుస్తాం ● ముమ్మాటికి తెలంగాణ ఆధారితం కాళేశ్వరమే ● తొలి సీఎం కేసీఆర్, కేటీఆర్ ప్రజా నాయకులు ● బీఆర్ఎస్ నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి







**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 16 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రంలో, రామగుండం నియోజకవర్గంలో అరాచక పాలనపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తొలి సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ప్రజాక్షేత్రంలో అవుట్ రైట్ పోరాటం తప్పదు అని బీఆర్ఎస్ నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం అమెరికా నుండి తొలిసారి గోదావరిఖనికి క్రియాశీలక రాజకీయాల్లో అరంగేట్రం చేస్తూ వచ్చిన నాయకుడికి స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు, ముస్లిం మైనారిటీ మహిళలు ఘనస్వాగతం పలికారు. వీర తిలకం దిద్ది మంగళ హారతులు పట్టారు. ఈ సందర్భంగా ముందుగా రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం జంక్షన్ వద్ద ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహానికి క్షీరాభిషేకం, జలాభిషేకం నిర్వహించి పూలదండ వేశారు. అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడతాం అని హెచ్చరిక చేశారు. బెదిరింపు చర్యలు, అక్రమ కేసులకు భయపడేది లేదు అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నియంతృత్వ పాలనను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తామని అన్నారు. గులాబీ కండువాతో ప్రజలకు అండగా నిలుస్తాం అని తెలిపారు. ముమ్మాటికి తెలంగాణ ఆధారితం కాళేశ్వరమే అని అన్నారు. కనీస ఆలోచన అవగాహన లేని నాయకులు ఇప్పటికీ కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయే కూలేశ్వరం అని ఎద్దేవా చేస్తున్నారని, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని తీవ్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత 10 సంవత్సరాలు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ విజనరీతో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా కొనసాగింది అని అన్నారు. ఇక కాంగ్రెస్ 420 హామీలపై, అసత్యపు ప్రచారాలపై యుద్ధం మొదలైంది అని బల్ల చరిచి చెప్పారు.

# ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో అధినేత్రి మహిళా నాయకత్వ శిబిరం



**తొర్రూర్ జులై 16(వార్తా ప్రభ)** టిపిసిసి వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకుహన్మకొండ డి కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అధినేత్రి మహిళా నాయకత్వ శిబిరం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట శాసన సభ్యురాలు కె.ఆర్. నాగరాజు , హన్మకొండ మేయర్ గుండు సుధారాణి , కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,%డ% పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని ఝాన్సి రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఝాన్సీ రెడ్డి ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీలో మహిళా నాయకత్వానికి ఇచ్చే ప్రాధాన్యతనుఆమె స్పష్టంగా వివరించారు. బుధవారంఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇదే నిజమైన నాయకత్వ శిక్షణకు ఆవశ్యకమైన వేదిక అన్నారు. మన కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మహిళా సాధికారతకు నిరంతరం కృషి చేస్తుందని దానిలో భాగంగానే ఇందిరాగాంధీ , సోనియా గాంధీ , ప్రియాంక గాంధీ లాంటి గొప్ప నాయకురాళ్లు అందరికీ ఆదర్శం అన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని మహిళా మణులు రాజకీయాల్లోకి రావాలని ఆమె పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా మహిళలకు అవకాశాలు కల్పిస్తూ వస్తుందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎలక్షన్లో మహిళలంతా నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని, పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. మహిళలకు రాజకీయ అవగాహన, నాయకత్వ విలువలపై శిక్షణ. టీపీసీసీ స్థాయిలో మహిళా శక్తిని సమీకరించి, స్థానిక స్థాయిలో బలమైన నాయకత్వాన్ని నిర్మించాలనే దిశగా పనిచేస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళలకు మరింత ప్రాధాన్యత ఇచ్చే విధానంపై టీపీసీసీ ప్రణాళికలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పింఛన్లు పెంచకుంటే..సీఎం రాజీనామా చేయాలి

*ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధక్షుడు మందకృష్ణ మాదిగ*

*ఆగస్టు 13న హైదరాబాద్‌లో దివ్యాంగుల మహాగర్జన*



**హైదరాబాద్, జూలై 16::(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా పేదల సంక్షేమ పథకాలు అమలు చేయాలని, లేకుంటే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఆగష్టు 13న ఎల్ బి స్టేడియం లో చలో హైదరాబాద్ కు సంబంధించి జిల్లా సన్నాహక సభ బుధవారం వారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నేరెడ్ మేట్ లో నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి 20నెలలు గడిచినా పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. తీవ్ర వైకల్యం కలిగిన కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.15 వేల పెన్షన్ ఇవ్వాలని మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.అధికారపక్షం అన్యాయం చేస్తుంటే ప్రతిపక్షం నోరు విప్పడం లేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధక్షుడు మందకృష్ణ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సామాజిక పింఛన్ రూ.4వేలు, దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలు, తీవ్ర వైకల్యం కలిగిన కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు రూ.15 వేల పెన్షన్‌ను మంజూరు చేసి హామీ ఇచ్చిన రోజు నుంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు ఆరోగ్యశ్రీ కానీ, వృద్ధాప్య పింఛన్, వితంతు పింఛన్, నాలుగు కిలోల నుండి ఆరు కిలోల వరకు పేదలకు బియ్యం ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితమే అని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. నాలుగైదు సంవత్సరాల నుండి వికలాంగులకు కొత్త పింఛన్ ఇవ్వటం లేదని, వెంటనే పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో వచ్చిన హామీలు పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో అమలు జరుగుతున్నా మన తెలంగాణ రాష్ట్రంలో అమలు కావడం లేదని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు కూడా ఈ విషయంలో నోరు మెదపడం లేదని, వారికి వచ్చే ఎలక్షన్ లో అనుకూలంగా ఉండేందుకే మౌనంగా ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 32 కిలోల గంజాయి పట్టివేత

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 16::(వార్తా ప్రభ ప్రతినిధి)** లక్ష్మీదేవిపల్లి, విశ్వసనీయ సమాచారం మేరకు లక్ష్మీదేవిపల్లి ఎస్సై జి. రమణ రెడ్డి తన సిబ్బందితో కలిసి లోతువాగు అటవి ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో టిఎస్04 యూఈ 4225 ఆటోలో మహబూబాబాద్, రంగసాయపేటకు చెందిన బండి వెంకటేశ్వర్లు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి సీలేరు నుండి తెస్తున్న 15 లక్షల విలువైన 31.93 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని అతనిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమణ రెడ్డి తెలిపారు. మండలంలో ఎవరైన సరే నిషేధిత గంజాయి, మాదకద్రవ్యాలు కలిగి ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



# ఆడబిడ్డలకు పెద్దన్నగా, పేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

● శాసనసభ్యులు అరికెపూడి గాంధీ
● కళ్యాణ లక్ష్మి, షాధి ముబారక్ పథకాలకు సంబంధించి మంజూరైన 20 లక్షలకు పైన విలువైన చెక్కుల పంపిణీ





**శేరిలింగంపల్లి,జులై 16 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి,శేరిలింగంపల్లి ,మాదాపూర్, మియాపూర్,హాఫీజ్ పేట్, చందానగర్,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 20,02,320/- ఇరవై లక్షల రెండు వేల మూడు వందల ఇరవై రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి చెక్కుల రూపేణా అందచేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఈ రోజు 20 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని,పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని పీఏసి చైర్మన్ గాంధీ కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసి చైర్మన్ గాంధీ కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్,అక్బర్ ఖాన్,ఇబ్రహిం,మల్లేష్ గుప్తా,రాజు నాయక్,నరేందర్ బల్లా,యూసఫ్,కాజా,సందీప్ రెడ్డి,మల్లేష్,గోపాల్ రావు,శివ,నరేష్, కార్యకర్తలు, మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలేజీలో సందడిగా గోరింటాకు, బోనాలు వేడుకలు!!

*గోరింటాకు, బోనాలు ఆధ్యాత్మికం, ఆచారం, సాంప్రదాయం*

*గోరింటాకుతో అలంకరణ, ఆరోగ్యకరమైన ప్రయోజనాలు*

*గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా*






**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 16 (వార్తాప్రభ ప్రతినిధి)**సందడి సందడిగా ఆనందోత్సాహాల నడుమ గోరింటాకు, ఆషాఢం బోనాలు వేడుకలు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు మహిళ లెక్చరర్లు, కాలేజీ విద్యార్థినిలు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా ముఖ్యఅతిథిగా హాజరై వేడుకల ప్రత్యేకతను చాటి చెప్పారు. గోరింటాకు ఉత్సవం అనాదిగా వస్తున్న ఆచారం అని, వర్షాకాలంలో మహిళలు వివిధ ఇన్ఫెక్షన్ లకు గురికాకుండా ఉండేందుకు ఆరోగ్యపరంగా గోరింటాకు ఎంతో పనిచేస్తుందని తెలిపారు. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాడమాసం గోరింటాకు వేడుక ప్రతి మహిళలు సెలబ్రేట్ చేసుకోవడం సంతోషకరమని అన్నారు. గోరింటాకు చర్మ సమస్యలను తగ్గించడానికి, శరీరానికి చలువ చేయడానికి, మరియు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది అని వివరించారు. ఈ వేడుకలలో మహిళ లెక్చరర్లు సవిత, శ్రీదేవి, డాక్టర్ కిరణ్మయి, సుమలత, అరుణ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

## ఎస్సై గొల్లమూడి ఉపేందర్



**తొర్రూర్ జూలై 16 (వార్తా ప్రభ)** స్థానిక పట్టణ కేంద్రంలో ఎస్సై గొల్లమూడి ఉపేందర్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది. అన్నారం రోడ్ చౌరస్తాలో, పలు వాహనాలను నెంబర్ ప్లేట్లు వాహనానికి సంబంధించిన పత్రాలను ఆయన పరిశీలించారు. బుధవారం ఈ సందర్భంగా ఎస్సై ఉపేందర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రతి వాహనాన్ని కూడా నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు రోడ్డుపై తిరిగినట్లు కనిపిస్తే వాటిని సీజ్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. వాహనదారులు ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి రిమాండ్ చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని, ఆయన సూచించారు. తల్లిదండ్రులు ఎవరైనా బాధ్యత రహితంగా మైనరు పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏ పరమేశ్వర్, బావ్ సింగ్, రామచంద్రు కృష్ణ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాదేవి బోనాలు!!

● అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి
● భక్తుల నమ్మకాన్ని ప్రతిబింబించే ఉత్సవం బోనాలు
● రామగుండం అభివృద్ధికి అమ్మవార్లు ఆశీస్సులు అందించాలి ● ప్రతి ఒక్కరు దైవ సేవను అలవర్చుకోవాలి
● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 15 (వార్తాప్రభ ప్రతినిధి)** సింగరేణి ఓసీపీ 3 ప్రాజెక్టు పరిసర ప్రాంతంలోని దుర్గాదేవి ఆలయంలో బుధవారం మైసమ్మ దేవి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొని బోనం నెత్తిన ఎత్తుకొని అమ్మవారికి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తలపైన బోనాలను పెట్టుకొని ఆనంద పాటలతో దుర్గమ్మ తల్లిని ఆరాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రామ దేవత అయిన దుర్గమ్మ తల్లి అమ్మవారిని ప్రతి సంవత్సరం ఆషాడ మాసం తర్వాత బోనాల పండుగను నిర్వహించడం ఆనవాయితీ అని అన్నారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులతోనే నేడు రామగుండం నియోజకవర్గం, గోదావరిఖని పట్టణ ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవ సేవను అలవర్చుకున్నప్పుడే కుటుంబం సుఖశాంతులతో ఉంటుందని తెలిపారు.

# నిరుపేదలకు చేయూతనిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి...

*కాంగ్రెస్ నేత బండి రమేష్*



**కూకట్ పల్లి ,జూలై 16(వార్తాప్రభ):**ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరుపేదలకు చేయూత లభిస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షులు కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గానికి సంబంధించి బుధవారం 2,20,000రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను బండి రమేష్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఫతేనగర్ కి చెందిన మాయావతి 60,000 రూపాయల చెక్కు,ఫతేనగర్ నగర్ కి చెందిన ఎం నరేష్ 60,000 రూపాయల చెక్కు. ఫతేనగర్ డివిజన్ కి చెందిన సయ్యద్ అల్తాఫ్ 57,500 రూపాయల చెక్కు, బాలనగర్ షబ్బీర్ మొహమ్మద్ 42,500 రూపాయల చెక్కులు మంజూరైన వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కుక్కల రమేష్, కిట్టు, హమీద్, అయాజ్, రాజ్ పటేల్, మద్దుం, రవీందర్, ఆసిఫ్ ,సలీం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి రమేష్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్న జర్నలిస్టు నాయకులు

**కూకట్ పల్లి, జూలై 16(వార్తాప్రభ):**కూకట్ పల్లి ప్రాంతానికి చెందిన జర్నలిస్టు నేతలు నాయకులు బుధవారం విజయవాడ దుర్గమ్మ దేవాలయంలో అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు జర్నలిస్టు నేతలను నాయకులను ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుంటే కష్టాలు తొలగిపోయి అందరికీ సుఖసంతోషాలు కలుగుతాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు ఆర్కే దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, ఎం మహేందర్ నాయక్, శ్రావణ్ కుమార్, అల్లిపురం గోపాల్ రావు, సిహెచ్ హనుమంతు రావు, నిరంజన్ రెడ్డి, కే. లక్ష్మణ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## సంపద సృష్టిలో మరో అడుగు.. ఏపీకి మైక్రోసాఫ్ట్

రాష్ట్రానికి మరో ఐటీ దిగ్గజం రాబోతోంది. ఐటీ రంగంలో హైదరాబాద్ ను అగ్రస్థానంలో నిలిచేలా ముందడుగు వేసిన మైక్రోసాఫ్ట్ ఇప్పుడు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్ నిర్ణయం తీసుకుంది. దీనిపై త్వరలో ఏపీ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకోనుంది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వంతో మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కలిసి పనిచేస్తున్నారు. గేట్స్ ఫౌండేషన్ ద్వారా ఏపీకి విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో టెక్నాలజీ సేవలు అందించేందుకు గతంలో ఒప్పందం కుదిరింది.అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. దీనిపై ఈ నెలారంభంలో సెమినార్ కూడా నిర్వహించింది. దీంతో అమరావతిలో క్వాంటమ్ కంప్యూటరింగ్ సంస్థల ఏర్పాటుకు ప్రముఖ టెక్నాలజీ సంస్థలు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే ఐబీఎం క్వాంటమ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోగా, టీసీఎస్, సిస్కో తమ కార్యకలాపాల నిర్వహణకు సిద్ధమవుతున్నాయి. తాజాగా మైక్రోసాఫ్ట్ కూడా అమరావతిలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమెరికాలో మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయం ఉండగా, ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ లో ప్రాంతీయ కేంద్రాన్ని ప్రారంభించింది. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటరింగ్ లో తన తొలి రీసెర్చ్ సెంటర్ ను అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది.గత ప్రభుత్వంలో ఇలాంటి కంపెనీలు రాష్ట్రం వైపు చూడలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఏడాదిలోనే దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని టీడీపీతోపాటు జనసేన, బీజేపీ నేతలు హర్షం ప్రకటిస్తున్నారు. అమరావతిలోని క్వాంటమ్ పరిశోధన కేంద్రం కోసం ఇప్పటికే అధికారుల స్థాయిలో చర్చలు పూర్తయ్యాయని చెబుతున్నారు. త్వరలో ఒప్పందం కుదరనుంది. ప్రస్తుతం జరిగిన చర్చల ప్రకారం అమరావతిలో మైక్రోసాఫ్ట్ కోసం 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవనం నిర్మించనున్నారు. అయితే ఈ భవనాన్ని ప్రభుత్వమే నిర్మించి ఇస్తుందా? లేక మైక్రోసాఫ్ట్ నిర్మిస్తుందా? అన్నది స్పష్టత రాలేదు. ప్రస్తుతం మైక్రోసాఫ్ట్ తన ప్రధాన కార్యాలయం అమెరికాలో 50 క్యూబిక్స్ సామర్థ్యంతో క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు చేసింది. ప్రస్తుతం క్వాంటమ్ టెక్నాలజీ ప్రోత్సాహించడంలో ఏపీ ముందుండటంతో ఇక్కడ కూడా రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు అంగీకరించిందని చెబుతున్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ కోసం ఏపీ ప్రభుత్వం సుమారు 90 లక్షల చదరపు అడుగుల మేర సదుపాయాలను కల్పించనుందని చెబుతున్నారు.

## విద్యార్థులకు హిందీ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసిన యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ.



గిద్దలూరు, జూలై 16::(వార్తా ప్రభ ప్రతినిధి)కొమరోలు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లీనగరంలో 10.వ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థులకు అవసరమైన హిందీ స్టడీ మెటీరియల్స్ ను ఇదే పాఠశాల హిందీ ఉపాధ్యాయులు మరియు యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య తన సొంత నిధులను ఖర్చుచేసి ఉచితంగా విద్యార్థులకు అందజేశారు. హిందీ ఉపాధ్యాయులు పిచ్చయ్య మాట్లాడుతూ ఇటీవల డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ వారు విడుదల చేసిన బ్లూ ప్రింట్ ఆధారంగా స్టడీ మెటీరియల్స్ రూపొందించి విద్యార్థులకు అందజేశామన్నారు. తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను పోటీ పరీక్షలు వ్రాయడానికి ప్రోత్సహించడం, దానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడం మరియు మార్గదర్శకత్వం చేస్తున్నారు. ఈ మెటీరియల్ హిందీ విషయంలో అత్యధిక మార్కులు సాధించడానికి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ మెటీరియల్ పొందిన విద్యార్థులు హిందీ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జనార్ధన రాజు, కృష్ణమూర్తి, శివరామ్ లు తదితరులు పాల్గొన్నారు.

## పక్షిపిల్ల ప్రబోధం



ఎన్ని సమస్యలొచ్చినా
పోరాడుము ధైర్యంగా
కడగండ్లు మిగిల్చినా
ఉండుము నిబ్బరంగా
జీవితమే సాగరము
ఆటుపోట్లు సహజమే
సృష్టించును కల్లోలము
చేయాలి సాహసమే
కాదు కాదు పూలబాట

గచ్చుపొదల స్వరూపము
చేసుకొనుము పూలతోట
అద్భుతమే జీవితము
మనోబలం ఊపిరిగా
ఉద్యమించు ఉప్పెనలా
గెలిపే ఆశయంగా
మున్ముందుకు సాగిపో

**గద్వాల సోమన్న,**
9966414580

# అమరావతిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కు స్థలం కేటాయింపు అభినందనీయం

## సీఎం చంద్రబాబుకు పలువురు ప్రముఖుల కృతజ్ఞతలు





**విజయవాడ పశ్చిమ, జూలై 16:(వార్తా ప్రభ ప్రతినిధి)** అమరావతి లో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టుకు 6.8 ఎకరాలు స్థలం కేటాయించడం పట్ల శ్రీ వాసవి ఫౌండేషన్ చైర్మన్ వి వి కే. నరసింహారావు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం వన్ టౌన్లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరిట అమరావతిలో స్మృతి వనాన్ని ఏర్పాటు చేసేందుకు సీఆర్డీఏ స్థలాన్ని కేటాయించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ స్మృతి వనంలో 58 అడుగుల ఎత్తు ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు కానుండటం ఆర్యవైశ్యులందరికీ ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో ఆవోపా రాష్ట్ర అధ్యక్షురాలు ఏ. నిర్మల, మాజీ కార్పొరేటర్ నూకల నాగేశ్వరరావు, వివిధ సంఘాలకు చెందిన ప్రముఖులు రాంపిళ్ళ శ్రీనివాసరావు, పిళ్ళా శ్రీనివాసరావు, బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, పల్లె పోగు ప్రసాద్, మరుపిళ్ళ తిరుమలేష్, బిసి నారాయణ, జాలాది వెంకటేశ్వరరావు, నున్న కృష్ణ తదితరులు పాల్గొని సీఎం చంద్రబాబుకు, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు.

# మధ్యవర్తిత్వం పై అవగాహన ర్యాలీ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి.




**మచిలీపట్నం జూలై 16::(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జి. గోపి ఆధ్వర్యంలో బుధవారం మధ్యవర్తిత్వంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జిల్లా కోర్టు నుండి బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జి గోపి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. ప్రతి సమస్యను మధ్యవర్తి ద్వారా మధ్యవర్తిత్వం చేసుకొని సమస్యను పరిష్కరించుకోవడం అనేది మన దేశం మూలల్లోనే ఉన్నది అని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉమ్మడి కృష్ణాజిల్లా జగ్గయ్యపేట, నందిగామ ,విజయవాడ, గుడివాడ, మచిలీపట్నం అవనిగడ్డ కోర్టుల పరిధిలోని ఉన్న కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసుల ను పరిష్కరించుకునేవారు తమ లాయర్లను సంప్రదించి సదరు కోర్టులకు అర్జీ పెట్టుకోవాలని తెలిపారు. మధ్యవర్తిత్వం ప్రోగ్రాం 90 రోజులు నిర్వహిస్తున్నామని, మధ్యవర్తిత్వం ద్వారా కోర్టు లో కక్షిదారులు మాట్లాడుకుని సమస్యను పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈ అవగాహన ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య, ఇతర న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగ సమస్యను రూపుమాపుతాం- మంత్రి కొల్లు రవీంద్ర.





**మచిలీపట్నం జూలై 16::(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నియోజకవర్గంలో చదువుకున్న యువతీ యువకులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగులు లేకుండా రూపుమాపుతానని, వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం ఉదయం నగరంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి వివిధ కంపెనీల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నైపుణ్యాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఇందుకోసం మంత్రులతో ఏర్పాటుచేసిన సబ్ కమిటీలో తాను కూడా సభ్యులుగా ఉన్నానని, ప్రతి మంత్రివర్గ సమావేశం జరిగిన తర్వాత తాము నైపుణ్యాల అభివృద్ధి ఏ విధంగా చేయాలి, ఉద్యోగ అవకాశాలు ఎలా కల్పించాలి అనే అంశాల పైన చర్చించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 1994లో ఒక విజన్ డాక్యుమెంట్ 2020 తయారుచేసి కంప్యూటర్ సాఫ్ట్వేర్ సంస్థతో అనుసంధానమై హైదరాబాదులో హైటెక్ సిటీ ని నిర్మించారన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన మనవాళ్లు ఐటి నిపుణులుగా ఉన్నారన్నారు. యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి 2014-19 లో రాష్ట్ర ముఖ్యమంత్రి నైపుణ్య అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారన్నారు.ఒక చిన్న ఆలోచన చాలా మార్పులకు నాంది పలుకుతుందన్నారు.మంగినపూడి బీచ్ ఉత్సవం ద్వారా పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతో మంచి అవకాశాలు ఉన్నాయని ప్రపంచానికి తెలిసిందన్నారు.పర్యాటక రంగ అభివృద్ధికి ఒక సమగ్ర ప్రాజెక్టు నివేదికను తయారుచేసి స్వదేశీ దర్శన్ నిధులు పొందుట కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. గనుల శాఖలో కూడా చాలా పరిశోధన అవకాశాలు ఉన్నాయని, ఒక క్రిటికల్ మినరల్ పార్క్ మచిలీపట్నంలో ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.ఖనిజాలను ప్రాసెస్ చేసి విదేశాలకు పంపడం, విదేశాల నుండి ముడి సరుకులు తెప్పించడం వంటి ప్రక్రియను 20 నుంచి 30 వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్నామని తద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయన్నారు. యువతీ యువకులు ఎలాంటి అధైర్యం పడవద్దని, ధైర్యంగా సమాధానాలు చెప్పి ఉద్యోగాల్లో చేరాలన్నారు. సీ. డాప్ ద్వారా ఎంట్రప్రెన్యూర్ ఎం ఎస్ ఎం ఈ రుణాలను ఇవ్వడానికి చాలామంది ముందుకు వస్తున్నారని, ఇందుకోసం వారు పెద్ద ఎత్తున శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారని, గోల్డ్ కవరింగ్, సముద్ర తీరంలో కలుపు తీయడం, గుర్రపు డెక్క నుండి నారు తీసి టోపీలు, బుట్టలు అల్లకము వంటి ఎం ఎస్ ఎం ఈ లు రాబోతున్నాయన్నారు. ఒక చిన్న ఆలోచన చాలా మార్పులకు నాంది పలుకుతుంది అన్నారు నిరుద్యోగ యువతులకు యువతీ యువకులకు నిరంతరం శిక్షణ తరగతులు నిర్వహించనున్నామన్నారు రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ జాబ్ మేళా సద్వినియోగం చేసుకొని నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు. పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహణకు ఎంతగానో కృషి చేసిన మంత్రి కొల్లు రవీంద్ర అభినందనీయులన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ జాబ్ మేళా కేవలం ఉద్యోగాలు ఇచ్చే మేళా కాదని జీవితాన్ని ఇచ్చే సమ్మేళనం అని అభివర్ణించారు.జీవితం ఎల్లప్పుడూ ఒక సవాలుగా స్వీకరించాలన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా మచిలీపట్నం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జాబ్ మేళా ఏర్పాటుకు కృషిచేసిన రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర అభినందనీయులన్నారు.ఏదైనా ఒక కంపెనీలో చేరాక జీతం పొందడమే కాకుండా అక్కడి పరిస్థితులను గమనించి అనుభవాన్ని గడించాలన్నారు.లలిత జ్యువెలర్స్ అధినేత కిరణ్ కుమార్ నిరుపేద కుటుంబంలో పుట్టి చెన్నై వెళ్లి అక్కడ ఓ స్వర్ణకారుడు వద్ద కూలిగా చేరి తదుపరి చిన్న వ్యాపారం చేసుకుంటూ అంచలంచలుగా ఎదిగి దక్షిణ భారతదేశంలో పై స్థాయికి చేరుకున్నారన్నారు. చిన్న ఉద్యోగమని, దూరం వెళ్లాలని భావించకుండా అందులో చేరాక అక్కడ ఉన్న నెట్వర్క్ తో, పరిజ్ఞానంతో తర్వాత మంచి వ్యాపారం మొదలుపెట్టి వ్యాపారవేత్తలుగా కూడా అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు.ప్రభుత్వ ఉద్యోగంలో కొన్ని పరిమితులు ఉంటాయని అదే ప్రైవేటు రంగంలో అయితే ఆకాశమే హద్దుగా ముందుకు సాగ సాగవచ్చన్నారు.ఏ కంపెనీలో అయినా నమ్మకంతో కష్టపడి పని చేస్తే ఎవరూ వదులుకోవడానికి ఇష్టపడరన్నారు .జాబ్ మేళాకు పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ యువకులు వచ్చారని వారి అనుభవాలను, అవకాశాలను, వ్యక్తిత్వం మార్చుకోవడానికి ఎంతోగానో తోడ్పడుతుందన్నారు.అవకాశాలు వచ్చినప్పుడు దానిని సద్వినియోగం చేసుకొని విజయ పథాన ముందుకు సాగాలన్నారు ఇప్పుడు ఉద్యోగాలు వెతుక్కుంటూ వచ్చిన మీరందరూ భవిష్యత్తులో ఉద్యోగాలు ఇచ్చే వ్యాపారవేత్తలుగా తయారు కావాలని అందరికీ మంచి జరగాలని శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ ప్రతిరోజు ఏదో ఒక మంచి అభివృద్ధి కార్యక్రమం జరుగుతోందని నేడు నిరుద్యోగ యువతీ యువకులకు పెద్ద ఎత్తున జాబ్ మేళా, రేపు ఈనెల 17వ తేదీ గురువారం కరగ్రహారంలో 46 ఎకరాల్లో నూతనంగా నిర్మించనున్న పోలీస్ శిక్షణ కేంద్రానికి శంకుస్థాపన జరగబోతుందని అందులో రాష్ట్ర హోం మంత్రివర్యులు, డీజీపి, ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు. ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు ఇచ్చేందుకు 31 కంపెనీలు రావడం చాలా సంతోషదాయకమన్నారు. ఒకప్పుడు ఉద్యోగాలు వెతుక్కుంటూ అభ్యర్థులు వెళ్లేవారని, నేడు అభ్యర్థుల దగ్గరికి ఉద్యోగాలు ఇస్తామంటూ చాలా పెద్ద కంపెనీలు రావడం ఆనందదాయకమన్నారు. యువత ప్రతి కంపెనీ వివరాలు, నిబంధనలు అడిగి తెలుసుకుని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి డాప్ జేడియం సుమలత, జిల్లా ఉపాధి కల్పనాధికారి విక్టర్ బాబు, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, జిల్లా నైపుణ్యాల అభివృద్ధి అధికారి నరేష్ కుమార్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ లలిత, మెప్మా పీడీ సాయిబాబు , మార్కెటింగ్ శాఖ ఏడి నిత్యానందం, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ పలువురు నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హీరోయిన్ ప్రణతి

తిరుమల **జూలై 16::(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీవారి దర్శనార్థం కుటుంబ సమేతంగా తిరుమల విచ్చేసిన హీరోయిన్ ప్రణతి కి టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వీఐపీ ప్రారంభ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. అధికారులు ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## మానవత్వం చాటుకున్న బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్



**జగ్గయ్యపేట జులై 16 (వార్తప్రభ)** పట్టణం లోని బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ వారు మానవత్వం చాటుకున్నారు. పట్టణానికి చెందిన యూనియన్ సభ్యుడు గంధం కొండలు ఇటీవల కాలంలో మరణించారు. మరణించిన రెండో రోజు గంధం కొండ ఇంటిలోని గ్యాస్ లీక్ అయి మంటలు అంటుకొని ఇంట్లోని ఫ్రిడ్జ్, బీరువా మొదలైన వస్తువులు అగ్నికి అహుతి అయి ఆర్థికంగా నష్టపోయారు. విషయం తెలుసుకున్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ వారు అధ్యక్షులు నీలకంఠ శివప్రసాద్ ఆధ్వర్యంలో సభ్యుల వద్ద నుండి విరాళాలు సేకరించారు. బుధవారం గంధం కొండ కుటుంబ సభ్యులను పరామర్శించి సేకరించిన విరాళాలను నగదు 25000వేల రూపాయలు, ఒక క్వింటా బియ్యం అందించారు. మరియు డ్రిల్లింగ్ కాజా 5000 రూపాయల నగదు, 25 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు నీలకంఠ శివప్రసాద్,కార్యదర్శి వేముల శ్రీను, చిట్యాల మల్లయ్య, డ్రిల్లింగ్ కాజా, చెక్కు నాగేశ్వరరావు, నాగరాజు, పర్వతం భాస్కర్, వీర్ల శ్రీనివాసరావు మరియు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## వరిలో తెగుళ్ల నివారణ చర్యలపై అవగాహన



**చేజర్ల జూలై 16 (వార్తాప్రభ)** మండలంలోని మడపల్లి కోటితీర్థం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చేజర్ల మండల వ్యవసాయ అధికారి పి. హిమబిందు మాట్లాడుతూ ఎడగారు సాగు చేస్తున్న వరి పంటలలో రైతులు నీటి యాజమాన్యం పద్ధతులు పాటించాలని సూచించారు. వరి పంటలకు తెగులు నివారణకు పాటించాల్సిన పురుగు మందులు వాటి యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.అలాగే వరి పొలాల్లో క్షేత్ర పరిశీలన చేసి పంటలలో వ్యాప్తి చెందే ఛీడపీడల నివారణకు చేపట్టవలసిన చర్యలు గురించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సుజాత విఏఏ చెంచయ్య హాసన్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పై ప్రత్యేక దృష్టి.- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.



**మచిలీపట్నం జూలై 16::(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పై ప్రత్యేక దృష్టిసారించి పంటలు వేసిన రైతులందరి చేత భీమా చెల్లించేలా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లను ఆదేశించారు.బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్ నుండి క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కృష్ణా నది పరివాహక ప్రాంతం లో ఉందన్నారు.జిల్లాలో కురిసే వర్షాలే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక ,తెలంగాణ రాష్ట్రాల్లో కూడా వర్షాలు కురిసినప్పుడు కృష్ణా నదికి వరదలు వచ్చి వరద నీరు సముద్రానికి వెళ్లాలంటే జిల్లా మీదుగానే ప్రవహించాల్సి ఉంటుందన్నారు. అప్పుడు పంటలన్నీ మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వరదలు వచ్చి పంటలు మునిగితే పంటల బీమానే రైతులను ఆదుకుంటుందన్నారు. వంట నష్టం వచ్చినప్పుడు రైతులు బాధపడే కంటే ముందుగానే జాగ్రత్తపడి బీమా చెల్లించడం ఎంతో శ్రేయస్కరం అన్నారు. జిల్లాలో కేవలం 46 మంది రైతులు మాత్రమే పంటల బీమా చేసుకోవడం చాలా ఆశ్చర్యం గా ఉందన్నారు. ఇందులో పంటల బీమా పై రైతులకు సమాచారం లోపం ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోందన్నారు.గత ఏడాది సంభవించిన బుడమేరు వరదలను గుర్తు చేస్తూ రైతులు మేల్కొనేలా బ్యాంకు మేనేజర్లు, వ్యవసాయ అధికారులు, సహాయకులు జాగృతి పరచాలన్నారు. బ్యాంకు కంట్రోలింగ్ అధికారులు వారి పరిధిలోని బ్యాంక్ శాఖల మేనేజర్లు, టాటా బీమా కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి రుణాలు పొందుతున్న రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంటల బీమా ఉందనే విషయం తెలియజేసి వారు పంటల బీమా ప్రీమియం చెల్లించేలా చొరవ చూపాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు, ఏడి మణిధర్, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి,పలువురు బ్యాంకు మేనేజర్లు, ఏడీలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు

# పెయ్య దూడల ఉత్పత్తి పథకం (సెక్స్ సోర్టెడ్ సెమన్)ను ప్రారంభించిన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

**పెయ్యి దూడల ఉత్పత్తి వల్ల పాల సేకరణ పెరిగే దిశగా అడుగులు, ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలు వల్ల ఇక పాలవెల్లువే కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు**





**విజయవాడ పశ్చిమ జూలై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన వల్ల ఇక రాష్ట్రంలో పాలవెల్లువ పొంగుతుందని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. బుధవారం పెయ్య దూడల ఉత్పత్తి పథకం ప్రారంబించిన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఈ సందర్భంగా సెక్స్ సోర్టెడ్ సెమన్ కంటైనర్ ను వెటర్నరి డాక్టర్స్ కి అందజేశారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఈ సందర్భముగా చైర్మన్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణముగా పాడి రైతుల ఆర్థికాభివృద్ధి కై పెయ్య దూడల ఉత్పత్తి పథకం ను కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు అందించాలని సద్దుదేశంతో బుధవారం ఎన్ డి డి బి వారి సహకారంతో సెక్స్ సోర్టెడ్ సెమన్ ను రైతులకు కేవలం డోస్ రూ. 150/- లకు అందుబాటులోకి తెస్తున్నామని, గతంలో ఈ సెమెన్ డోసు ఖరీదు రూ 250 /- గా ఉందని తెలిపారు. ఈ వీర్యం వలన పుట్టిన దూడలలో 95 % పెయ్య దూడల ఉంటాయి. రైతుల పశువులకు పెయ్య దూడల పుడితే పెంచి మంచి పాడి గేదెలుగా అభివృద్ధి చేసుకుంటారు. దీనిలో సెమెన్ చేసే గేదెలకు ఐ ఎన్ ఏ పి హెచ్ పోగులు వేసి రిజిస్టర్ చేసుకుంటారు. తర్వాత అవి ఎదకు వచ్చినప్పుడు సెక్స్ సోర్టెడ్ సెమన్ చేస్తారు అని తెలిపారు. ఏప్రియల్ 26-2025 న రెజి వెట్ కేర్ యాప్ ప్రారంభించి ఏ ఐ 1 చేసిన ప్రతి పశువు చూడి కట్టినదా లేదా, చూడిదైతే దూడ పుట్టిన వరకు రికార్డులు ఈ యాప్ లో ఉంటాయి. చూడి నిల్వకపోతే వైద్యం చేయుట దీని ఉద్దేశ్యము అని తెలిపారు. 58 మంది ఇన్ సేమనేటర్స్ ద్వారా పాల కేంద్రాల్లో సెమెన్ అందుబాటులో ఉంచుతున్నాము. ఒక్కొక్క గేదెకు రూ. 350- 400 వరకు యూనియన్ ఖర్చు పెడుతుందని తెలిపారు. 10 ఎమర్జెన్సీ డయిల్ నెంబర్ 1962 వాహనములు ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంచుతున్నాము. ఒక్కొక్క కేసుకు రూ 180 - 200 వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కృష్ణా మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , జిల్లా పశు వుల అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శ్రీనివాస్ , ప్రొఫెసర్ %ద% హెడ్ వెటర్నరి కళాశాల గన్నవరం డాక్టర్ సి.హెచ్. వెంకట శేషయ్య , మరియు సమితి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరి ఔదార్యం మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**విజయవాడ పశ్చిమజూలై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో ఇటీవల 41 వ డివిజన్ లో అనారోగ్యంతో మరణించిన కే మణెమ్మ (75) కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.నిరుపేదలైన అయిన మణెమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని 41 వ డివిజన్ బీజేపీ నాయకులు వినోద్ ఎమ్మెల్యే సుజనా దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది భవానిపురం , రంగూన్ సాహెబ్ వీధి లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు మృతురాలి మనుమరాలు రజనికి రూ 5 వేల నగదు ఆర్థిక సాయం చేశారు. కార్యకర్తలకు ఎన్డీఏ కూటమి అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే సుజనాకు మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కూటమినేతలు జ్ఞాన బాలన్, కురాకుల సురేష్, గడ్డిపాటి కిరణ్,కార్యాలయ సిబ్బంది చింతా సృజన్ (బాబీ), సుజనా మిత్రా కోఆర్డినేటర్లు టీ తిరుపతి రెడ్డి, కొల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీటీపీఎస్ లో రెండు ప్రమాదాలు.. నలుగురు కార్మికులకు తీవ్ర గాయాలు



**ఇబ్రహీంపట్నం, జూలై 16(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్టీటీపీఎస్ లో బుధవారం రెండు చోట్ల ప్రమాదాలు జరిగాయి. నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. సేకరించిన సమాచారం ప్రకారం ఎన్టీటీపీఎస్ కోల్ ప్లాంట్ సెక్టార్ - 1 క్రాష్ హౌస్ లో పనిచేస్తున్న ముగ్గురు కాంట్రాక్టు కార్మికులపై పుల్ వేరియర్ బెల్ట్ నుంచి బొగ్గు పెళ్లలు పడిపోయాయి. ఈ ప్రమాదంలో పి.నాని బాబు (43), ఎన్.మంగులు (32), దుర్గా ప్రసాద్ (22) గాయపడ్డారు. ఈ ఘటన జరిగిన వెంటనే సహచర కార్మికులు అప్రమత్తమై ముగ్గురు కార్మికులను ప్రాణాలతో బయటకు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. గాయపడిన ముగ్గురు కార్మికులను చికిత్స నిమిత్తం ఎన్టీటీపీఎస్ ఆసుపత్రికి తరలించారు. కోల్ ప్లాంట్ లో లైనర్ ప్లేట్స్ విరిగిపోవడంతో బొగ్గు పెళ్లలు కిందపడినట్లు కార్మికులు చెబుతున్నారు. గత 20 రోజుల నుంచి లైనర్ ప్లేట్స్ సరిగా లేవని, ఏ సమయంలోనైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని తెలుస్తోంది. ముఖ్యంగా ఒక ఇంజనీరు నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదం జరిగిందని కార్మికులు ఆరోపిస్తున్నారు. పరిస్థితిని ప్లాంట్ అధికారులు, భద్రత విభాగం అధికారులు పరిశీలించారు.

**లోకో షెడ్ లో మరో ప్రమాదం.. ఒకరికి గాయాలు** లోకో షెడ్ లో జరిగిన మరో ప్రమాదంలో నూజివీడు ప్రాంతం శోభనాపురానికి చెందిన కాంట్రాక్ట్ కార్మికుడు గోపి (27) తీవ్రంగా గాయపడ్డాడు. ఇతను పనిచేస్తున్న ప్రాంతంలో చెక్క విరిగి పైనుంచి కింద పడటంతో చేతికి గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం ఎన్టీటీపీఎస్ ఆసుపత్రికి తరలించారు. ఈ రెండు ప్రమాదాలు ప్లాంట్ లో భద్రతా లోపాలను ఎత్తి చూపాయి.

## తిరుమల అవ్వాచారి కోనలో దూకిన వ్యక్తి

**తిరుమల, జూలై 16::(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుమల నడకమార్గంలోని అవ్వచారి కోన వద్ద ఓ వ్యక్తి లోయలోకి దూకాడు. భక్తులు గుర్తించి విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇచ్చారు. విజిలెన్స్ అధికారులు అతడిని లోయ నుంచి బయటకు తీసి తిరుమల అశ్విని ఆసుపత్రికి తరలించారు. పేరు బోయ మాధవ రాయుడు, తండ్రి మద్దిలేటి అని చెబుతున్నారు. దోర్నపాడు గ్రామం అని చెబుతున్నారు. పోలీసుల విచారణ చేస్తున్నారు. గాయాలపాలైన వ్యక్తి కి చికిత్స అందిస్తున్నారు.

## నారాయణ కాలేజ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి - బీసీ ఎస్ ఎఫ్

***భవానిపురం బ్రాంచ్ మ్యాథమెటిక్స్ సార్ పై క్రిమినల్ కేసులు బనాయించాలి విద్యార్థి సంఘ నాయకుల అరెస్టు సబబు కాదు..***



**విజయవాడ పశ్చిమ జూలై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నారాయణ కాలేజ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బీసీ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామరాజ్ హరీష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా హరీష్ మాట్లాడుతూ భవానిపురం నారాయణ కాలేజీలో చదువుతున్నటువంటి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి జీవన్ సాయి పై భవానిపురం నారాయణ విద్య సంస్థలో మేతపెట్టేక్స్ టీచర్ సరైన మార్కులు రాలేదని సరిగ్గా చదవడం లేదని క్లాసులో చదువుతున్నటువంటి తోటి విద్యార్థుల మధ్య దుర్భాషలాడటంతో మనస్థాపానికి గురై సదరు విద్యార్థి జీవన్ సాయి బుధవారం నాడు ఆత్మహత్య చేసుకున్నటువంటి పరిస్థితి నెలకొందన్నారు. ఈ ఆత్మహత్యకు కారకులైన భవానిపురం నారాయణ కాలేజీ మ్యాథమెటిక్స్ విద్యాపకులు పై సదరు యాజమాన్య పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల వివిధ విద్యార్థి సంఘాలతో కలిసి సదరు విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి ఉద్యమిస్తాం అన్ని అన్నారు. బుధవారం నాడు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు సదరు కాలేజీ వద్దకు వెళ్లి నిరసన తెలుపుతే వారిని అరెస్ట్ చేయడం సబబు కాదన్నారు.

## ఎన్డీఏ కార్యాలయంలో ఎల్.ఓ.సీ లను అందజేసిన బీజేపీ స్పోక్స్ పర్సన్ కే రవి చంద్ర రెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి శరత్ చంద్ర



**విజయవాడ పశ్చిమ జూలై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి )**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్.ఓ.సి లను బుధవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ స్పోక్ పర్సన్ రవి చంద్ర రెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి శరత్ చంద్ర , కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు 46 వ డివిజన్ సాయిరాం సెంటర్ కు చెందిన బెవర కోమల( 42) గొంతు ట్యూమర్ తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు . తనకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో వారు ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేయగా రూ 3 లక్షల 20 వేల ఎల్. ఓ.సీ పత్రాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు అదేవిధంగా 44 వ డివిజన్ చెరువు సెంటర్ కు చెందిన గంగుల ప్రసాద్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అత్యవసర వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 3 లక్షల 39 వేల ఎల్. ఓ.సీ ను అందజేశారు త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 44 వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు, కూటమి నేతలు అవ్వారు బుల్లబ్బాయి, గన్నవరపు శ్రీనివాస్, మైనంపాటి రమేష్, బొడ్డు నాగలక్ష్మి, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్ , కొల్లి దుర్గారావు , టీ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీపీ రామిశెట్టి పుట్టినరోజు వేడుకలు

**పారిశుద్ధ్య కార్మికులకు,వృద్ధులకు వస్త్రాలు పంపిణీ.**



**ముదినేపల్లి జూలై 16 (వార్తా ప్రభ)** మంచితనానికి మారుపేరు. మానవత్వానికి మరో పేరు అయినటువంటి నిరంతర సేవ తత్పరులు స్నేహశీలి, మృదుస్వభావి,పేదలపాలిటీ పెన్నిధి ఏ కష్టం వచ్చినా ముందుండే నాయకులు అందరి ఆత్మీయుడు ముదినేపల్లి మండల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ గారి పుట్టినరోజు సందర్భంగా ముదినేపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదినేపల్లి మండల మరియు అన్ని గ్రామాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, సత్యనారాయణ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సత్యనారాయణ దైవదర్శనానికి వెళ్లినప్పటికీ,ఆయన కార్యాలయం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున జన్మదిన శు భాకాంక్షలు ఎంపీపీ కి తెలియజేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు, వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేశారు.

## పొట్టి శ్రీరాములు శృతి వనంకు భూమి కేటాయించిన సీఎం కు ధన్యవాదములు.

**పి జె ఎస్ మాల్యాద్రి ఆధ్వర్యంలో సీఎం,డిప్యూటీ సీఎం,లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం.**



**కైకలూరు జూలై 16 (వార్తా ప్రభ)** నిన్న అనగా15-7-25 వ తేదీన మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అమరజీవి పొట్టి శ్రీరాములు శృతి వనంనకు అమరావతి లోనే శాఖమూరి పార్క్ నందు 6.8 ఎకరముల భూమిని కేటాయించినందుకు ధన్యవాదములు తెలుపుతూ, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పి జె ఎస్ మాల్యాద్రి ఆధ్వర్యంలో వాని కార్యాలయం నందు ఆర్య వైశ్యులు పాల్గొని ముందుగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కి పూలమాల వేసి నివాళులర్పించి, తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,యువ నాయకుడు నారా లోకేష్ చిత్ర పటములకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లేశ్వరావు,మాజీ ఎంపీటీసీ పైడిమర్రి రాధాకృష్ణ,కృష్ణాజిల్లా మాజీ ఆర్య సంఘ అధ్యక్షులు కొలిపాకుల వెంకటేశ్వరరావు,కైకలూరు మండల ఆర్య సంఘ అధ్యక్షులు సనీశెట్టి కొండలు,మండవల్లి మండల ఆర్య సంఘ అధ్యక్షులు వరద శ్యామ్,ముదినేపల్లి మండల ఆర్యవైశ్య నాయకులు వత్తుమిల్లి ప్రసాద్,జవాజ్ గంగరాజు,తొమ్మిదవ వార్డు సభ్యులు మంచిగంటి శ్రీనివాసరావు,లక్కింశెట్టి మోహన్,వబిలి శెట్టి రాజా, పెనుమూడి గంగాధర్ రావు, సురేష్ మరియు వివిధ మండలాల ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు



**ఇబ్రహీంపట్నం, జులై 16(వార్తా ప్రభ ప్రతినిధి):** మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాటలను ఆదర్శంగా తీసుకొని తమ గ్రామ అభివృద్ధికి సహకరించిన సచివాలయ సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు పలికారు మూలపాడు గ్రామస్తులు. మండల పరిధి మూలపాడు గ్రామంలో విధి నిర్వహణలో 5 సంవత్సరాలు పూర్తి చేసుకుని బదిలీపై వెళు తున్న సచివాలయ సిబ్బందిని మూలపాడు గ్రామ ప్రజల తరపున శాలువా, మేమంటో లతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు ఇబ్రహీంపట్నం మండల ఐటీడీపీ అధ్యక్షులు మూరకొండ నాగేశ్వరరావు, గ్రామస్తులు.నాడు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్న మాటలు ఎన్నికలప్పుడే రాజకీయాలు- మిగతా రోజులన్నీ మన గ్రామాల అభివృద్ధికి మనం క్రుషి చెయ్యాలి ఆదర్శంగా తీసుకుని పాటించామని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం మూరకొండ నాగేశ్వరరావు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సేవలను మరియు వరద సమయంలో వారు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా కార్యదర్శి మాకాని వెంకాయమ్మ , ఇబ్రహీంపట్నం మండల తెలుగు రైతు అధ్యక్షుడు జొన్నలగడ్డ సురేంద్ర, సచివాలయ సిబ్బంది.

## 4వ రోజుకు చేరిన ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె



**ఇబ్రహీంపట్నం, జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంచాలని న్యాయబద్ధంగా చేస్తున్న 4 వ సమ్మె నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంపు పై జరుగుతున్న సమస్య పరిష్కరించాలని, కార్మికులు యూనియన్స్ తో చర్చలు జరిపి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ కీ కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని , సంక్షేమ పథకాలు - తల్లి కీ వందనం పథకం మున్సిపల్ వర్కర్స్ కీ అమలు చేయాలని, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంచాలని 4వ రోజు సమ్మె కు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కు మద్దతు చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, రిటైర్మెంట్ 62 సం కు పెంచాలని, హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు సెక్రటరీ జి సురేష్, ఉపాధ్యక్షులు దేవుళ్ళు,రమణ,రత్నా రావు,కృష్ణ,నవీన్, లక్ష్మయ్య, సూర్య లక్ష్మీ, అప్పుల రత్నం,నాగమణి, కొండపల్లి మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ మేస్త్రి యం వాసు, శ్రీను, అప్పలరాజు, డోమినిక్ రాజు, శివరామకృష్ణ,నోజు, రమాదేవి, పోతురాజు, తిరపతిరావు , రామారావు, విజయకుమార్, రవి , రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆపన్న హస్తం

**రూ 12 వేల విలువైన మందులు అందజేత**

**బాధితురాలికి అందించిన కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**



**విజయవాడ పశ్చిమ జూలై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ఏడాదికాలంగా "సుజనా ఫౌండేషన్" ద్వారా పశ్చిమ నియోజకవర్గం లో ఉచితంగా వైద్య సేవలను అందిస్తూ ప్రజారోగ్య సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నారు..ఇప్పటికే అనేకమంది పేద రోగులకు ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించిన ఆయన బుధవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఓ బాధితురాలికి రూ 12 వేల విలువైన మందులను ఉచితంగా అందజేశారు..52 వ డివిజన్ బ్రాహ్మణ వీధికి చెందిన బసవ దుర్గ ప్యాంక్రియాటైటిస్ అనే క్లోమగ్రంథి వ్యాధితో బాధపడుతుంది. పేదరికం కారణంగా మందులు కొనలేని పరిస్థితిలో ఇబ్బందులు పడటంతో స్థానిక నాయకులు ఎమ్మెల్యే సుజనా దృష్టికి తీసుకెళ్లారు.. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ సుజనా ఫౌండేషన్ ద్వారా రూ 12 వేల విలువ గల మందులను ఉచితంగా అందజేశారు.. త్వరితగతిన స్పందించి మందులను అందించిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితురాలు బసవదుర్గ కృతజ్ఞతలు తెలిపింది.. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు ఈగల సాంబ, కొప్పుల గంగాధర్, బొడ్డు నాగలక్ష్మి,బాయన హేరంభ కుమార్ , కొంపెల్ల శ్రీనివాసరావు, డాక్టర్ హనుమంతరావు, విశ్వేశ్వరరావు , సుజనా మిత్రా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు..

## ఆత్మహత్యయత్నంతో చికిత్స పొందుతున్న లక్ష్మీదేవిపల్లి తాజా మాజీ సర్పంచ్ భర్త ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి , జూలై 16::(వార్తా ప్రభ ప్రతినిధి)**కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాళ్ళ విజయలక్ష్మి భర్త రవి గ్రామ అభివృద్ధి కొరకు చేసిన అప్పులు తీర్చలేక చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో తీవ్ర మనస్థాపంతో ఆత్మహత్య యత్నం చేసుకోని హాస్పిటల్ లో వైద్య చికిత్స పొందుతుండగా బుధవారం చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డా మేడిపల్లి సత్యం పరామర్శించారు.

# మిగులు జలాలు లేకుండా బనకచర్ల నిర్మాణం సరికాదు

**బనకచర్లపై వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు**



**తాడేపల్లి, జూలై 16::(వార్తా ప్రభ ప్రతినిధి)**మిగులు జలాలు లేకుండా బనకచర్ల నిర్మాణం సరికాదని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తేల్చిచెప్పారు. బుధవారం ఆయన జాతీయ మీడియాతో మాట్లాడుతూ, ఏపీకి ఇంద్రావతి నుంచి రావాల్సిన నీళ్లురావడం లేదని.. కేంద్రం మద్దతుతో ఛత్తీస్‌గఢ్ నీటిని ఆపేసిందన్నారు. ప్రాణహిత నుంచి నీళ్లు రావడం ప్రశ్నార్థకంగా మారింది. పోలవరం ఎత్తు విషయంలో చంద్రబాబు కాంప్రమైజ్ అయ్యారు. 45.72 నుంచి 41.72 మీటర్లకు కుదించేందుకు ఒప్పుకున్నారు" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు."ఎత్తు తగ్గితే నీటిని కృష్ణాకు తరలించే అవకాశం లేదు. మిగులు జలాలు లేకుండా బనకచర్లకు ఎలా నీళ్లు తరలిస్తారు?. ఎత్తు పెంచేందుకు కేంద్రం ఒప్పుకోకపోతే రాష్ట్రమే నిర్మించాలి. రూ.15 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం సమీకరించి నిర్మించాలి. మిగులు జలాలు అంచనా తర్వాతే ముందుకు సాగాలి. నీళ్లే లేనప్పుడు పోలవరం కోసం రూ.80 వేల కోట్లు వృథా. నిజానిజాలు తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగాలి" అని వైఎస్ జగన్ సూచించారు.

# రసాయన ఎరువుల వినియోగాన్ని 15-20 శాతం తగ్గించండి

**- ప్రకృతి సాగు విధానాలు దిశగా రైతులను మళ్లించాలి - నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించండి - భూసారాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది - ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో విస్తృత తనిఖీలు చేపట్టండి - అవకతవకలకు పాల్పడితే కేసులు తప్పవు - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**విజయవాడ, జూలై 16::(వార్తా ప్రభ ప్రతినిధి)**రసాయన ఎరువుల విచ్చలవిడి వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి సాగు విధానాలు దిశగా వారిని మళ్లించాలని, నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి ఆర్‌డీవోలు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని 15-20 శాతం వరకు తగ్గించాలని, పీఎం ప్రణమ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎరువుల వినియోగంపై మంగళ, బుధవారాల్లో జరిగే పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో యూరియా 12,737 మెట్రిక్ టన్నులు, డీఏపీ 2,729 మెట్రిక్ టన్నులు.. ఇలా మొత్తం 33,479 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించగా.. అవసరం మేరకు, భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా విచక్షణతో ఎరువులను వినియోగించాలే తప్ప ఇష్టానుసారం ఉపయోగించవద్దని, దీనివల్ల భూసారం దెబ్బతింటుందని, పర్యావరణానికీ ముప్పు ఏర్పడుతుందని వివరించారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని, డ్రోన్లతో పిచికారీ చేసే విధానంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నానో యూరియాపై ఉన్న అపోహలను తొలగించాలని, డీలర్లకు కూడా అవగాహన కల్పించాలన్నారు. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో అన్ని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను విస్తృతంగా తనిఖీ చేయాలని, అవకతవకలకు పాల్పడితే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అగ్రి కనెక్ట్ ప్లస్ ద్వారా విద్యార్థులను పొలం సందర్శనలకు తీసుకెళ్లి భూసారం, ప్రకృతి సేద్యం, పర్యావరణ పరిరక్షణ తదితరాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, డ్వామా పీడీ ఎ.రాము, ఆర్‌డీవోలు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి సూచికలపై ప్రత్యేక దృష్టిపెట్టండి

**- వృద్ధి లక్ష్యాల సాధనకు ప్రణాళిక ప్రకారం పనిచేయండి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, జూలై 16::(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ), స్థూల విలువ జోడింపు (జీవీఏ) పెంపు లక్ష్యంగా రూపొందిన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికల లక్ష్యాలను చేరుకోవాలంటే కీలక ప్రగతి సూచికలపై ప్రత్యేకంగా దృష్టిసారించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. పరిశ్రమలు, ఉద్యాన, పౌర సరఫరాల శాఖల అధికారులతో స్వర్ణాంధ్ర విజన్ – కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా సూచికలను గుర్తించడం జరిగిందని.. ఈ సూచికల్లో ప్రగతి మొత్తం జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. ప్రగతి సూచికల్లో పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. 30 శాఖలకు సంబంధించి 523 కీలక ప్రగతి సూచికలు ఉన్నాయని.. పరిశ్రమల శాఖకు 20, ఉద్యాన శాఖకు 5, ఆహారం, పౌర సరఫరాల శాఖకు మూడు సూచికలు ఉన్నాయని వివరించారు. ఎంఎస్ఎంఈల్లో కొత్త పెట్టుబడులు, ఎగుమతుల విలువ పెంపు, పరిశ్రమల్లో ఉపాధి సృష్టి, మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు తదితరాలపై పరిశ్రమల శాఖ దృష్టిసారించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా సూక్ష్మ సేద్య విస్తీర్ణం, ఉద్యాన పంట సాగు విస్తీర్ణం, ఉద్యాన పంట ఉత్పాదకతను పెంచడంపై ఉద్యాన శాఖ అధికారులు దృష్టిసారించాలన్నారు. అదేవిధంగా జాతీయ ఆహార భద్రతా చట్టం పటిష్ట అమలు, ఎల్‌పీజీ, పీఎన్‌జీ కనెక్షన్లకు సంబంధించిన సూచికలు పౌర సరఫరాల శాఖ పరిధిలో ఉన్నట్లు వివరించారు. వివిధ అంశాల్లో ప్రగతిని నిర్దేశించిన టైమ్ పీరియడ్‌కు అనుగుణంగా ఆన్‌లైన్లో నమోదు చేయాల్సి ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, పౌర సరఫరాల అధికారి ఎ.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటకు ఇన్సూరెన్స్ చేయించండి.



**ఆగిరిపల్లి, జూలై 16(వార్తా ప్రభ )**ఆగిరిపల్లి మండలం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈదర గ్రామంలో మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జె. భవాని మాట్లాడుతూ నారు మడులలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. నాట్లు సమయములో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. పొలం పిలుస్తోంది అనంతరం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు (వి ఏ ఏ, వి హెచ్ ఏ) రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరి రైతులందరి తోటి ఇన్సూరెన్స్ చేయించాలని వి.ఏ.ఏ వి. హెచ్.ఏ లకు సూచించారు. వరి రైతులందరూ వరి పంటకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు ఎకరానకు 840 రూపాయలు ప్రీమియంతో 42000 రూపాయలు భీమా పొందవచ్చు అని తెలియజేశారు. గ్రామ యూనిట్ గా భీమా విధానం అమలు చేయబడుతుందని తెలియజేశారు. బ్యాంకులలో క్రాప్ లోను తీసుకొనని రైతులు తమ తమ రైతు సేవ కేంద్రంలో కానీ కామన్ సర్వీస్ సెంటర్ మీసేవ లను సంప్రదించి భీమా చేయించుకోవలెనని తెలియజేశారు.క్రాప్ లోను తీసుకున్న రైతులు సంబంధిత బ్యాంకు వారు ప్రీమియం వసూలు చేసి భీమా కంపెనీకి నేరుగా చెల్లిస్తారు.వరి పండించే రైతులందరూ భీమా చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జె. భవాని, మండల ఉద్యాన శాఖ అధికారి కె. జ్యోతి ప్రియాంక, వ్యవసాయ విస్తరణాధికారులు, గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

# నదీ జలాల వినియోగంలో టెలిమెట్రీ విధానం అమలుకు కేంద్రం ఆమోదం

**శ్రీశైలం డ్యామ్ మరమ్మతులకు ఆంధ్రాకు ఆదేశాలు**
**తెలంగాణాలో గోదావరి బోర్డు,ఆంధ్రలో కృష్ణా బోర్డు ఏర్పాటుకు నిర్ణయం**
**-మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**న్యూఢిల్లీ,** కృష్ణా నది జలాశయాల వినియోగంలో ఆంధ్ర,తెలంగాణా రాష్ట్రాలు ఎంతెంత వాడుకుంటున్నాయో నిర్ధారించడానికి గాను టెలిమెట్రి పరికరాలు అమార్చాలి అన్న తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ కు కేంద్రం ఆమోదించిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఇది తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ఘన విజయంగా ఆయన అభివర్ణించారుబుధవారం రోజున దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు ఏ.రేవంత్ రెడ్డి,చంద్రబాబు నాయుడు లతో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ నిర్వహించిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కృష్ణా జలాశయాల వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవలంబిస్తున్న ధోరణి ఎప్పటి నుండో వివాదాస్పదంగా మారాయని,అటువంటి వివాదాస్పద అంశానికి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నిర్వహించిన సమావేశంలో టెలిమెట్రి పరికరాలు అమర్చాలన్న తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ డిమాండ్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారుఅందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను గట్టి పట్టుపట్టి సాధించామన్నారుఇప్పటికే కొంత మేర పరికరాలు అమర్చినప్పటికి మొత్తం నీటి వినియోగంలో టెలిమెట్రి పద్ధతిని అమలు పరచేందుకు కృష్ణా నది యాజమాన్య బోర్డు కు నిధులు మంజూరు చేసేందుకు కూడా తెలంగాణా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న అంశాన్ని ప్రస్తావించి ఈ విధానం అమలుకు కేంద్రాన్ని ఒప్పించినట్లు ఆయన వివరించారుఅదే విదంగా శ్రీశైలం డ్యామ్ పరిస్థితి ని వివరించడంతో పాటు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కుడా డ్యామ్ పరిస్థితి పై ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని సమావేశంలో ప్రస్తావించినట్లు ఆయన తెలిపారుఅందుకు స్పందించిన కేంద్రం శ్రీశైలం డ్యామ్ మరమ్మతులకు తక్షణం పూను కోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం ఆదేశించిందని ఆయన తెలిపారుఅంతే గాకుండా నదీ యాజమాన్యాల్ బోర్డుల విషయమై 2020 లో జరిగిన ఏపెక్స్ సమావేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని ఈ సమావేశంలో ప్రస్తావించామన్నారుఅందుకు స్పందించిన కేంద్రం కృష్ణా,గోదావరి నదీ యాజమాన్యాల బోర్డులలో ఒకటి తెలంగాణాకు మరొకటి ఆంధ్రప్రదేశ్ కు ఉండే విదంగా కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారుగోదావరి నది యాజమాన్య బోర్డు తెలంగాణకు,కృష్ణా నది యాజమాన్య బోర్డు ఆంధ్రప్రదేశ్ లో ఉండేలా నిర్ణయం తీసుకుందన్నారు కృష్ణా–గోదావరి నదులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న పలు అంశాలు ఈ సమావేశంలో ప్రస్తావనకు రాగా ఇరు రాష్ట్రాలకు చెందిన నిపుణుల కమిటీని వారం రోజుల్లో వేసి టైమ్ బౌండ్ ప్రోగ్రాంతో నెల రోజుల వ్యవధిలో వచ్చే నివేదికననుసరించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

# రాజకీయాలకు జగన్ అనర్హుడు

**● జగన్ ఒక అసమర్ధ ముఖ్యమంత్రి...వైసీపీ గాలికి పుట్టిన పార్టీ ● గత ప్రభుత్వంలో మందు తయారుచేసింది జగన్, అమ్మింది జగన్, లెక్కలు చూపకుండా 32 వేల కోట్లు దోచుకుంది జగన్ వైసీపీ ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బందులకు గురయ్యారు ● ఆగస్ట్ 15 న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నాం, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయాన్ని అందచేస్తాం, ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ నగదు జమ అవుతుంది ● పొగాకు, మామిడి, కోకో పంటలు అధిక దిగుబడులు సాధించాయి, మద్దతు ధర కల్పించి రైతులకు అండగా నిలబడ్డాం ● అద్దంకి నియోజకవర్గం పర్యటనలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**అద్దంకి, జూలై 16::(వార్తా ప్రభ ప్రతినిధి)**పులివెందుల నియోజకవర్గ ఎమ్మెల్యే జగన్ రెడ్డి రాజకీయాలకు అనర్హుడని, ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాలలో పనిచేసినటువంటి ముఖ్యమంత్రులలో నెంబర్ వన్ అసమర్థ సీఎం జగన్ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. బుధవారం అద్దంకి నియోజకవర్గంలోని సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఎంసీ లో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలసి మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. కమిటీ చైర్మన్ గా ఎన్నికైన తేలప్రోలు రమేష్, కమిటీ సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో హెచ్ డీ నల్లబెర్లీ పొగాకు రైతులు నష్టపోకూడదని దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేపట్టిందన్నారు. అందుకు అనుగుణంగానే ప్రకాశం, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిసర ప్రాంతాలకు వస్తే తనకెప్పుడు గొట్టిపాటి హనుమంతరావు, దామరచర్ల ఆంజనేయులు గారు గుర్తొస్తారని గత జ్ఞాపకాలను మంత్రి గుర్తుచేసుకున్నారు. తెలుగుదేశం పార్టీలో 42 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అధికారంలో ఉంటే ప్రజలకు సేవ చేసామని, ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాల పోరాటం చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించామని తెలిపారు. కానీ 2019 సంవత్సరం నుండి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పడిన కష్టాలు మాటల్లో చెప్పలేవనివని అన్నారు. ఇందుకు కారణం ఒక దుర్మార్గమైనటువంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం అని అన్నారు. ముఖ్యమంత్రి అంటే ప్రజా శ్రేయస్సు , అభివృద్ధి, అన్ని వర్గాలకి న్యాయం చేయడానికి పనిచేయాలని... కానీ జగన్ రెడ్డి ఈ రాష్ట్రంలో 30 సంవత్సరాల తానే ముఖ్యమంత్రిగా ఉండాలని, వైసీపీ పార్టీనే శాశ్వతంగా ఉండాలని, ఇంకొక రాజకీయ పార్టీ ఉండకూడదని నిర్ణయించుకొని గత ఐదు సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులకు గురిచేసారో అని తలచుకుంటే ఎంతో ఆవేదన కలుగుతుందని తెలిపారు. వైసీపీ పార్టీ గాలికి పుట్టిందని, తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాల్లో, కార్మికుల కండరాల్లో పుట్టిందని మంత్రి తెలిపారు. తెలుగుదేశం పార్టీని అనగదొక్కాలని నీ తాత రాజారెడ్డి, నీ తండ్రి రాజశేఖర్ రెడ్డి ప్రయత్నించి విఫలం అయ్యారని...గత ఐదేళ్లలో తేదేపా శ్రేణులను ఎన్ని ఇబ్బందులు పెట్టిన తలొగ్గలేదని మమ్మల్ని ఏం చేయలేక జగన్ రెడ్డి తోక ముడిచాడని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలకు సమస్య వచ్చినా, నేరుగా ఆ సమస్య అప్పటి నాయకులకు చెప్పలేనటువంటి పరిస్థితి ఉందని, మాట్లాడితే కేసులు పెట్టారని, ఎదిరిస్తే జైలులో వేశారని ఆరోపించారు.జగన్ లాంటి వ్యక్తి రాష్ట్రానికి నాయకత్వం వహించి పరిపాలన చేస్తే ఈ రాష్ట్రానికే కాదు ఐదు కోట్ల మంది ఆంధ్రులకు అన్యాయం జరిగిందన్నారు. 2024 లో జరిగిన ఎన్నికలు ఒక చారిత్రాత్మకమైనవని, కురుక్షేత్రాన్ని తలపించాయని, జగన్మోహన్ రెడ్డి మీద రాష్ట్ర ప్రజలు తిరుగుబాటు చేశారని అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేశారని, అన్ని ఆర్థిక వ్యవస్థల్ని నాశనం చేసారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో 12 లక్షల కోట్ల అప్పులు చేశారని, ఏ శాఖలో చూసిన అప్పులు తప్పితే ఆదాయం కనపడటం లేదన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు ధృడనిచ్చయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఐదు సంవత్సరాలు అభివృద్ధి లేదు, మళ్లీ అభివృద్ధిని ప్రారంబించామని...రాజధాని అమరావతి పునఃప్రారంభ పనులు జరగుతున్నాయని, నూతన ప్రాజెక్టులు మన రాష్ట్రానికి వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

# కన్నుల పండుగగా మడేలేయ్య స్వామి బోనాలు!!

**● భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన మహిళలు**
**● ఇష్ట దైవానికి పలు రకాల నైవేద్యం సమర్పణ**
**● ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఎల్బీనగర్ రజక సంఘం బోనాలు ● రజక సంఘం ఐక్యత వివిధ కమ్యూనిటీలకు ఆదర్శం ● రజక సంఘం నాయకులు కొండపర్తి సంజీవ్**





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 16 (వార్తాప్రభ ప్రతినిధి)**మడేలయ్య స్వామి బోనాల జాతరను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఎల్బీనగర్ రజక సంఘం నాయకులు కొండపర్తి సంజీవ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బోనాల జాతరలో మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి, స్వామివారికి నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు సంజీవ్ మాట్లాడుతూ......మడేలయ్య స్వామి బోనాల జాతరను పురస్కరించుకొని, ప్రజలు తమ ఇళ్ళ నుండి గ్రామ దేవత పోచమ్మ ఆలయం వరకు బోనాల ఊరేగింపు నిర్వహించామని తెలిపారు. డప్పు చప్పుళ్లు, డీజే నృత్యాలతో, భక్తులు స్వామివారి ఆలయానికి చేరుకుని మొక్కులు సమర్పించారని అన్నారు. ఈ ఉత్సవం ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నామని రాబోవు రోజుల్లో రజక సంఘం ఐక్యతతో మరింత ఘనంగా నిర్వహిస్తామని సంతోషం వ్యక్తం చేశారు. మడేలయ్య స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నామని తెలిపారు. ఈ జాతరలో రజక సంఘం సభ్యులు పోషం, రంజిత్, రమేష్, రాజయ్య, శంకర్, సారయ్య, కుమార్, మహేందర్, శ్రీనివాస్, అధిక సంఖ్యలో మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులను సమాజ సేవకులుగా గుర్తించాలి




**ఇబ్రహీంపట్నం, జూలై 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** పట్టణ పరిశుభ్రతకు పని చేస్తున్న పారిశుధ్య కార్మికులను కేవలం శ్రామికులుగా కాకుండా సమాజానికి సేవలందించే ముఖ్య సభ్యులుగా గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ బి.రమ్య కీర్తన సూచించారు. పారిశుధ్య కార్మికుల శ్రమ, సేవలకు గుర్తింపుగా కొండపల్లిలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో బుధవారం 'నమస్తే డే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్య భద్రత, గౌరవం కలిగించడం ఈ పథకం లక్ష్యమన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లు, అవసరాలపై అధికారులు చర్చించారు. మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల సహకారం ఎంత అవసరమో గుర్తించారు. అనంతరం వ్యక్తిగత రక్షణ పరికరాలు, మాస్క్ లు, గ్లౌజులు, శానిటైజర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటరత్నం, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ సుభాని, డీబీఆర్సీ రాష్ట్ర కో – ఆర్డినేటర్ అమల తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఆఫీసర్ బిఎల్ఓలకు శిక్షణ తరగతులు



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం లో భారత ఎన్నికల సంఘం బూతు స్థాయి అధికారులకు నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం 117 బూత్ లెవెల్ ఆఫీసర్ బిఎల్ఓ లకు శిక్షణ తరగతులు కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాని కి సుజాతనగర్ ఎమ్మార్వో కృష్ణ ప్రసాద్ చుంచుపల్లి డిటి వినాయశీల కొత్తగూడెం డిటి అంజాద్ లు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ బుధవారం జరిగిన బిఎల్ఓ లకు జరుగుతున్న శిక్షణ తరగతుల కు సుజాతనగర్ చుంచుపల్లి మండల సంబంధించి బిఎల్వోలు 50 మందికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది కొత్తగూడెం నియోజకవర్గంలలో ఉన్న బిఎల్ఓ లకు నాలుగు రోజులుగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే ఈరోజు చుంచుపల్లి సుజాతనగర్ మండలాల బి ఎల్ ఓ లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని వారు అన్నారు ప్రతి బి ఎల్ వో వారి విధుల పట్ల పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలి ఓటర్కు ఏ విధంగా సహాయం చేయగలరో ప్రతి ఓటరు ఓటర్ లిస్టులో నమోదయ్యే విధంగా చూసుకోవాలని మరణించిన ఓట్లు గాని శాశ్వతంగా గ్రామం నుంచి వెళ్లిపోయిన వారిని ఓటర్ లిస్ట్ లో నుంచి తీసివేసి 100 పర్సెంట్ ప్యూరిఫై చేసి స్వచ్ఛమైన ఎన్నికల ఓటర్ లిస్ట్ తయారు చేయాలని ఈరోజు బిఎల్ఓ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని సుజాతనగర్ ఎమ్మార్వో కృష్ణ ప్రసాద్ అన్నారు.

## "మధ్య వర్తిత్వం -దేశం కోసం" పై అవగాహన ర్యాలీ




**గుడివాడ,జూలై 16 (వార్తాప్రభ) :** మధ్యవర్తిత్వం అనేది తక్కువ న్యాయం కాదని, దాని యొక్క 'జ్ఞానవంతమైన' రూపం అని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని చైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక మండల న్యాయ సేవాధికార కమిటి, గుడివాడ వారీ ఆధ్వర్యాన "మధవర్తిత్వం –దేశం కోసం" అనే అంశంపై అవగాహన కలిగిస్తూ.. ర్యాలీని నిర్వహించారు. తొలుత చైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ "మధ్యవర్తిత్వం – దేశం కోసం" అనే ఈ ప్రత్యేక కార్యక్రమం 90 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరు ఈ మధ్యవర్తిత్వాన్ని ఉపయోగించుకుని కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కుమారి డి. అరుంధతి గారు, న్యాయవాదులు, మీడియేటర్లు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరీశంకర స్వామి వారి హుండీ ఆదాయం 3లక్షల పైచిలుకు




**గుడివాడ,జూలై 16 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం గౌరీ శంకర పురం లో వేంచేసి ఉన్న శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం యందు బుధవారం ది. 16.07.2025 వ తేదీ ఉదయం 10:00 గంటల నుండి భక్తులచే సమర్పించబడిన కానుకలు మ్రొక్కుబడుల హుండీలను దేవాదాయ శాఖ పై అధికారుల ఉత్తర్వుల మేరకు గుడివాడ, తనిఖీదారు ఉయ్యూరు సుధాకర్ గారి సమక్షంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు గారి ఆధ్వర్యంలో భక్తులు మరియు మాతృశ్రీ మండలి సభ్యుల సహకారంతో తెరచి లెక్కించగా నాలుగు నెలల నాలుగు రోజుల కాలమునకు రూ. 3,39,728/– మూడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు వందల ఇరవై ఎనిమిది రూపాయలు ఆదాయంగా వచ్చినవి అని అలాగే మధ్యాహ్నం 02:00 గంటలకు నుండి కాకర్ల వీధిలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం నందు హుండీ లను తెరచి లెక్కించగా 14 నెలల కాల మునకు రూ. 25,889/– ఇరవై ఐదు వేల ఎనిమిది వందల యనభై తొమ్మిది రూపాయలు ఆదాయంగా వచ్చినది అని అందులకు సహకరించిన ప్రతి ఒక్క భక్తునికి ఈ.వో. గోపాలరావు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేసారు. ఆలయాభివృద్ధికి భక్తులు తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. అదే విధంగా ఉపాలయయాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. ప్రతి నెలా ఆఖరి గురు వారం షిరిడీ సాయి ఆలయంలో సమారాధన నిర్వహిస్తున్నామనీ పేర్కొన్నారు.

## పి 4 కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు... పి 4 సభ్యులతో సమావేశమైన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,జూలై 16 (వార్తాప్రభ) :** పేదరిక నిర్మూలన లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 కార్యక్రమం అమలుపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి, లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు మరియు పి 4 సభ్యులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్షిప్ (పి 4) అమలు పురోగతిపై ఎమ్మెల్యే రాము సమీక్షించారు. అంశాల వారీగా అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము.. సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రణాళిక బద్ధంగా అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. పి 4 అమలుకు తాను అన్ని విధాలుగా సహకరిస్తానని అధికార యంత్రాంగానికి ఆయన భరోసా ఇచ్చారు. సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదరిక నిర్మూలనలో పి 4 కార్యక్రమం కీలకంగా వ్యవహరించనున్నదని, పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హులైన పేద కుటుంబాలను గుర్తించడంతో పాటు వారిని దత్తత తీసుకునేందుకు మార్గదర్శిలను గుర్తించి ప్రోత్సహించేలా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా గుడివాడ నియోజకవర్గంలో పి 4 లక్ష్యాలను సాధిస్తామని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో ఎండిఓ విష్ణు ప్రసాద్, గుడివాడ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, గుడివాడ నియోజకవర్గ పి 4 సభ్యులు పాల్గొన్నారు.

## స్టేడియం లైఫ్ మెంబర్ పొట్లూరికి ఘన నివాళులు..




**గుడివాడ,జూలై 16 (వార్తాప్రభ) :** బుధవారం ఎన్.టి.ఆర్. స్టేడియం నందు ఈనెల 25న మరణించిన స్టేడియం కమిటీ జీవిత సభ్యులు కీ॥శే॥ పొట్లూరి భాస్కర రావు కి సంతాప సభ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాము, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ కిలారపు రంగ ప్రసాద్, పొట్లూర్ భాస్కర రావు కుమారుడు పొట్లూరి చంద్రశేఖర్ మరియు హాజరైన సభ్యులు అందరూ పొట్లూరి భాస్కర రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్.టి.ఆర్. స్టేడియం నిర్మాణం నుండి కూడా పౌండర్ మెంబర్ ఉండి స్టేడియం నిర్మానానికి ఎంతో కృషి చేశారు. నిర్మాణంలోనే కాకుండా స్టేడియం అభివృద్ధిలో కూడా వారు పాలుపంచుకున్నారు. అలాగే ఆయన కుమారుడు కూడా ఆయన స్థానాన్నీ బర్తీ చేసి క్రీడలను ప్రోత్సహిస్తూ వారి సహాయ సహకారాలు అందించాలని కోరారు. వెనిగండ్ల రాము మాట్లాడుతూ నేను చంద్రశేఖర్ ఒకే కుటుంబంగా ఉండేవాళ్ళం.. రాష్ట్రంలోనే గొప్పగా చెప్పుకునే విధంగా వారి ఆలోచనలతో ఈ స్టేడియంని నిర్మించినారు. వారి ఆశయాలకు అనుగుణంగా కమిటీ వారు కూడా స్టేడియం అభివృద్ధికి కృషిచేస్తున్నారన్నారు. రాబోయే రోజులలో ఇంకా ముందుకు వెళ్ళాలని దానికి స్టేడియం కమిటీతో పాటు మేము కూడ కృషి చేస్తామనీ పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మాగంటి వీర భద్రరావు మాట్లాడుతూ ఆయన గుడివాడ పట్టణంలో అయిల్ ఫ్యాక్టరీకి అధ్యుడని కొనియాడారు. ఆయన మనమధ్య లేకపోవడం భాదాకరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నాను అని ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ జీవిత సభ్యులు, కోగంటి ఆంజనేయులు, పిన్నమనేని సాంబశివ రావు, పర్వతనేని ఆనంద్, పొట్లూరి వెంకట కృష్ణారావు, బొగ్గరపు తిరుపతయ్య, భాస్కరరావు కుమారుడు పొట్లూరి చంద్ర శేఖర్, గోపాల కృష్ణ, టి.డి.పి. పార్టీ నేతలు జగన్మోహన రావు, వేణుగోపాల్, దుర్గారావు, తదితర కూటమి నేతలు, స్టేడియం సిబ్బంది మరియు కోచెస్ పాల్గొన్నారు.

## ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం మాది : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ 6, 7 వార్డుల్లో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే రాము..
- ఆత్మీయ పలకరింపుల మధ్య వార్డు పర్యటనలో ఉత్సాహంగా పాల్గొంటున్న ఎమ్మెల్యే రాము... కూటమినేతలు




**గుడివాడ,జూలై 16 (వార్తాప్రభ) :** కులమత వర్గాలు చూడకుండా ప్రజలందరికి మేలు చేసే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, అభివృద్ధితోపాటు అర్హులందరికీ సంక్షేమం అందిస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పట్టణంలోని 6,7 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని, ఆత్మీయ పలకరింపుల మధ్య ఎమ్మెల్యే రాము బుధవారం ఉదయం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏడాది కూటమి పాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఎమ్మెల్యే రాము ప్రజలకు కరపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానంటూ ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ పరిధిలో ప్రచారం ఉత్సాహంగా సాగుతుందన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన, ఏవార్డుకి వెళ్లిన ప్రజలు నవ్వుతూ స్వాగతం పలుకుతున్నారని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నడంతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కల్లుగా పాలన సాగుతుందని ఎమ్మెల్యే రాము అన్నారు. రాబోవు నాలుగేళ్లలో గుడివాడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని వాటి అమలు దిశగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి జగన్మోహన్రావు, కంచర్ల సుధాకర్, పోలసీ ఉమా, ఇమాన్యుయల్, పునుకు మోహన మురళి, ఓలేటి రమేష్, ఆదినారాయణ, రఫీ.. 6వ వార్డు టిడిపి నాయకులు విష్ణుమూర్తిల ద్వారక, విశ్వనాథ నాగేశ్వరరావు, పిచ్చేటి రాజేశ్వరరావు, సంపంగి మహేష్, గుత్తి నారాయణ, కెవి ప్రసాద్, నీలవేణి.. 7వ వార్డు టిడిపి నాయకులు తేనెల ఏడుకొండలు, వంగలేటి మంగరాజు, పనుకు మోహన మురళి, పోలేటి రమేష్, చిన్నారావు, పిడుగు శ్రీను, రామకృష్ణ, పెద్ది రమణ, సచివాలయ సిబ్బంది, పట్టణ పరిధిలోని పలువురు టిడిపి నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## యాదవ ద్రోహి కొడాలి నాని!

- కూటమి పార్టీల యాదవ నాయకులు..
- పురపాలక సంఘానికి కఠారి సత్యనారాయణ పేరు పెట్టి ఎమ్మెల్యే రాము తన నిబద్ధతను నిరూపించుకున్నాడు..



**గుడివాడ,జూలై 16 (వార్తాప్రభ) :** బుధవారం ఉదయం స్థానిక టిడిపి కార్యాలయంలో కూటమి పార్టీలకు చెందిన యాదవ సంఘం నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నెరుసు కాశీ, గొర్ల శ్రీలక్ష్మి, అంగడాల సతీష్, పెద్దిబోయిన శ్యామల రాజు, వీర్ల వెంకటేశ్వరరావు, జోగా బాలకృష్ణ, కొలుసు రాజా తదితర నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రులు కొడాలి నాని, కఠారి ఈశ్వర్ కుమార్లపై ఫైర్ అయ్యారు. గుడివాడలో యాదవ సంఘాన్ని తాకట్టు పెట్టేలా కఠారి మాట్లాడడం దారుణం అన్నారు. సీజనల్ ఫ్రూట్ లా కఠారి మాట్లాడుతున్నారన్నారు. రాజకీయ స్వార్థపరుడు కొడాలి నానికు కఠారి తొత్తుగా మారాడు.. ఆయనంటే ఉన్న గౌరవం కూడా పోయింది.. అంటూ ఎద్దేవా చేశారు. కొడాలి నాని హయాంలో బీసీలు, మహిళలపై దాడులు జరిగినప్పుడు ఎందుకు స్పందించలేదు అన్నారు. గుడివాడ పురపాలక సంఘానికి కఠారి సత్యనారాయణ పేరు పెట్టి.. ఎమ్మెల్యే రాము తన నిబద్ధత నిరూపించుకున్నారు. పేర్ని నాని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతోనే గుడివాడలో ఆందోళన చేయాల్సి వచ్చింది. గో బ్యాక్ హారిక అంటే దుర్భాషలాడడం అవుతుందా.. బీసీ వర్గాలకు న్యాయం చేసే పార్టీలకు సంఘీయులుగా మేము మద్దతు ఇస్తాం. యాదవులు నానికి అనుకూలం కాదు.. కొడాలి నాని కుట్రలతో అనేకమంది యాదవులు నష్టపోయారు. అలాంటి వ్యక్తికి మద్దతు ఇస్తూ గౌరవం పోగొట్టుకోవద్దని ఈశ్వర్‌కు హితవు పలికారు. యాదవ సంఘంలో కఠారి ఈశ్వర్ కుమార్ ఒక వ్యక్తి మాత్రమేనన్నారు. ఆయన వ్యక్తిగతంగా కొడాలి నానికు మద్దతు ఇస్తే ఆయన ఇష్టం అన్నారు. కూటమి పార్టీల్లో పెద్ద ఎత్తున యాదవులు ఉన్నారు. కూటమి విజయానికి ఎంతో కృషి చేశారు. గుడివాడలో యాదవులను చీల్చడం ఎవరి తరం కాదు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ పరిధిలోని కూటమి పార్టీల యాదవ సంఘం నాయకులు లోయ శివాజీ, లోయ విజయ్, గోరిపర్తి సుబ్బారావు, అంగడాల శ్రీనివాస్, కాటూరి శివాజీ, మీగడ ప్రేమ్ కుమార్, సింగాల రాధాకృష్ణ, తోట వెంకటేశ్వరరావు, కొలుసు సతీష్, గోరిపర్తి ప్రసాదు, జొన్నలగడ్డ రాజ్యలక్ష్మి, చిదరబోయిన సీతయ్య, నెరుసు నాగరాజు, వీర్ల లోకేష్, లోయ వాసు, మాగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన మిషక్ కుటుంబానికి పి. ఆర్.కె. ఫౌండేషన్ నిత్యవసరాల పంపిణీ



**గన్నవరం,జూలై 16 (వార్తాప్రభ) :** గన్నవరం దళితవాడ లో తిరివీధి మిషక్ (55) అనారోగ్య కారణాల రీత్యా మరణించిన విషయం తెలుసుకొని బుధవారం నాడు ఎస్సి కాలనీ లో మిషక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, రైస్ బ్యాగ్ లు నిత్యవసర సరుకులను పి ఆర్ కె ఫౌండేషన్ అధినేత పారా రామకృష్ణ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్నవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నిడమర్తి సౌజన్య మరియు బిజెపి నాయకులు నిడమర్తి నాగేశ్వరావు, వనం నాగేశ్వరావు, వల్లూరి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యలపై అర్హులకు న్యాయం చేయాలి - జాయింట్ కలెక్టర్ ని శాంతి



**అమలాపురం,జూలై 16 (వార్తాప్రభ) :** అమలాపురం పెన్ పవర్ జూలై 16: తల్లికి వందనం ఆర్థిక లబ్ధిని పొందే విధంగా భూ యాజమాన్యాల (జాయిం ట్ ఎల్ పి ఎం) భూముల ను విభజిస్తూ ఆ పదక లబ్దిని అర్హులందరికీ చేకూర్చాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి సర్వే సిబ్బందిని ఆదేశించారు. బుధవారం అమరావతి నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, భూ పరిపాలన కమిషనర్ ఎన్ ప్రభాకర్ రెడ్డిలు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జాయింట్ ఎల్పీఎంలు విభజన అందరికీ ఇండ్లు , రీ వెరిఫికేషన్ ఆఫ్ అవుట్ సైడ్ అన్నదాత సుఖీభవ తల్లికి వందనం ఎస్సీ ఎస్టీ గ్రామాలు బరియల్ గ్రౌండ్ కు స్థల సేకరణ రీ సర్వే అంశాల పురోగతిపై వారాంతపు సమీక్ష జిల్లా జాయిం ట్ కలెక్టర్లతో జిల్లాల వారీగా నిర్వహిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడు తూ ఎస్సీ ఎస్టీ గ్రామాలలో బరియల్ గ్రౌండ్ విస్తీర్ణాలను ఆరా తీసి ఎంత విస్తీర్ణం మేర ఉన్నది నివేదిక సమర్పించాలన్నారు. అర్హులరికీ ఇళ్లకు సంబంధించి లేఔట్లలోని ఇప్పటివరకు లబ్ధిదారులకు పంపిణీ చేయని కాళీ జాగాలను గుర్తించి వాటిని అర్హుల అభీష్టానికి అనుగుణం గా పంపిణీ చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ తల్లికి వందనం పథకాల ఆర్థిక లబ్ధిని అర్హు లందరికీ చేకూర్చే దిశగా భూ సమస్యల పట్ల అధికారులు తక్షణమే స్పందించి అర్హులకు న్యాయం చేకూర్చాలన్నారు. జాయింట్ ఎల్పిఎం ఆన్లైన్ ప్రక్రియ రీ సర్వే పైలట్ గ్రామాలు పురోగతి రెండవ దశ గ్రామాల పురోగతి 13 నోటిఫికేషన్లు జారీ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత గడువులోగా ఆశించిన పురోగతిని తీసుకుని రావాలని ఆదేశించారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టులో 17 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిం దని ఈ ప్రక్రియకు సం బంధించి డిఎల్ఆర్ 13 నోటిఫికేషన్ జారీ, ఆర్ ఎల్ ఆర్ జారీ ,ఆన్లైన్ ప్రక్రియ 50% మాత్రమే పూర్తయిందని మిగిలిన 50 శాతాన్ని ప్రక్రియను పూర్తి చేయాల న్నారు. అదేవిధంగా రెండో దశ జిల్లా వ్యాప్తంగా 29 గ్రామాలను ఎంపిక చేసి సర్వే చేపట్టడం జరిగిందన్నారు. వీటికి కూడా అన్ని రకాల ఆన్లైన్ ప్రక్రియలు వీఆర్వో స్థాయి నుంచి నిర్వ హిస్తూ నిర్దేశిత గడువు నాటికి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. రీ సర్వే సంబంధించి నూటికి నూరు శాతం నోటిఫికేషన్లు జారీ చేయాలన్నారు. రీ సర్వే ప్రక్రియపై ఐవిఆర్ఎస్ ప్రజాభిప్రాయ పోర్టల్ ద్వారా ఎటువంటి అవినీతి ఆరోపణలు ఉత్పన్నం కాకుండా సిబ్బంది జవాబుదారితనంతో అంకిత భావంతో పనిచే యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పీ శ్రీకర్, దేవరకొండ అఖిల, జిల్లా సర్వేన్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కే. ప్రభాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## గో సంరక్షణకు రూ. 10 వేల 116 విరాళం




**పెనుగంచిప్రోలు,జూలై 16 (వార్తాప్రభ) :** జగ్గయ్యపేట పట్టణానికి చెందిన పసుపులేటి ఆశ్రిత్ నాగ సాయి శ్రీ తిరుపతమ్మ అమ్మవారి గోశాల గో సంరక్షణకు 10,116 రూపాయలు విరాళంగా బుధవారం ఆలయ అధికారుల కు అందజేశారు. వారికి శ్రీ అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేయమైనది.

## నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

- సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. సునీల్
- విత్తన, ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

**మంగళగిరి,జూలై 16 (వార్తాప్రభ) :** నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ సునీల్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని విత్తనాలు,ఎరువులు, పురుగు మందుల షాపుల్లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విత్తన దుకాణాల్లో సరియైన పత్రాలు లేని కారణంగా రూ.3,30,850/ల విలువైన విత్తన విక్రయాలను నిలుపుదల చేశారు. పురుగుమందుల స్టాక్ బోర్డులు డిస్ప్లే చేయని రూ. 6,16,419/–ల విలువైన 510 లీటర్ల పురుగుమందుల విక్రయాన్ని నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు సునీల్ మాట్లాడుతూ... ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యం లో రైతుల సౌకర్యార్థం రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాఖ– విజి లెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో విత్తన, ఎరువు లు, పురుగు మందుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## బెట్ట వాతావరణ పరిస్థితులను వాతావరణ పరిస్థితులను అధిగమించాలి-ఏడిఏ మోనిష్

- వెంకటాపురం,చెవుటూరు గ్రామాలలో పత్తి,వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు





**జి.కొండూరు,జూలై 16 (వార్తాప్రభ) :** వరి, పత్తి పంటలను వాతావరణం వల్ల కలిగే ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, వాటి నుంచి బయటపడడం లేదా వాటి ప్రభావానికి లోనుకాకుండా చూడాలని డి ఆర్ సి సహాయ వ్యవసాయ సంచాలకులు మోనిష్ రైతులకు సూచించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా జి.కొండూరు మండల వ్యవసాయ అధికారి కె. సిహెచ్. సూరిబాబు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వెంకటాపురం, చెవుటూరు గ్రామాలలో వరి,పత్తి పంటల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులకు విచ్చేసిన మోనిష్ ముందుగా ఈ– ఖరీఫ్ సీజన్ కు గాను పత్తి,వరి పొలాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బెట్ట వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పత్తి పంటకు 2 శాతం పొటాషియం నైట్రేట్ ను,2శాతం యూరియ పంట మీద పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం పత్తిలో రసం పీల్చే పురుగులు అరుదుగా కనిపించడం జరిగిందని,దీనికి గాను 2 మిల్లీలీటర్ల ఫిప్రోనిల్ ను ఒక లీటరు నేటికి మరియు డై ఫెంథి యూన్ (ఫెగాసిస్), 1.25 గ్రాములు ఒక లీటరు నీటిలో లేదా ఇమిడా క్లోఫిడ్ 0.4 ఎంఎల్ పిచికారి చేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారి సూరిబాబు మాట్లాడుతూ వరి నారుమడులలో 5 సెంట్లులో విత్తనం చల్లేముందు 1 కిలో నత్రజని,1 కిలో భాస్వరం, 1 కిలో పొటాష్ ఎరువును దుక్కిలో వేయాలన్నారు. జింక్ లోపం నివారణకు గాను 2 గ్రాముల జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారి చేయాలని తెలిపారు. విత్తనాలు చల్లిన 10 రోజులు తరువాత కార్బో ఫిరాన్ 36 గుళికలు 1 సెంటు నారుమడికి 120 గ్రాములు చొప్పున వేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు,వి ఏ ఏ లు శిరీష, రఘు పాల్గొన్నారు.

# పెద్దాయనా.. టిఫిన్ బాగుందా?

- ఆహార పదార్థాల నాణ్యత ఎలా ఉంది?
- అన్న క్యాంటీన్ లబ్దిదారులతో కలెక్టర్ లక్ష్మీశ మాటామంతీ
- గాంధీనగర్ అన్న క్యాంటీన్‌ను సందర్శించిన కలెక్టర్



**విజయవాడ, జూలై 16 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, ముఖ్యమంత్రి సంకల్పానికి అనుగుణంగా అన్నార్తులకు ఆత్మీయత పంచే అన్న క్యాంటీన్లలో నిర్వహణ పరంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ గాంధీనగర్‌లోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి కార్యకలాపాలను పరిశీలించారు. అల్పాహారం కోసం క్యాంటీన్‌కు వచ్చిన వారితో మాట్లాడి క్యాంటీన్ సమయానికి తెరుస్తున్నారా? ఆహార పదార్థాల నాణ్యత ఎలా ఉంది? ఏమైనా ఫిర్యాదులున్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. ఆహార పట్టిక, టోకెన్ కౌంటర్, ఆహార పదార్థాలను వడ్డిస్తున్న స్థలం, డైనింగ్ ఏరియాతో పాటు పరిశుభ్రమైన స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు పరిశీలించారు. అన్న క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, అపరిశుభ్రత అనేది మచ్చుకైనా కనిపించకూడదని సిబ్బందికి స్పష్టం చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడంలో ఉన్న ఆనందం మరెక్కడా లభించదని, ఇలాంటి మంచి కార్యక్రమంలో భాగమవుతూ నిబద్ధతతో సేవలందించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి క్యాంటీన్‌లోనూ అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జ్‌లకు బాధ్యతలు అప్పగించడం జరిగిందని, లబ్ధిదారుల నుంచి తీసుకుంటున్న ఫీడ్‌బ్యాక్‌ను నిరంతరం విశ్లేషిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# ఉప్పాల హారిక రామును పరామర్శించిన జిల్లా పరిషత్తు ఛైర్ పర్సన్లు

**పెడన,జూలై 16 (వార్తాప్రభ) :** గుడివాడ లో కృష్ణా జిల్లా జడ్పీ ఛైర్పర్సన్ ఉప్పాల హారిక కారుపై జరిగిన రాళ్ళ దాడిని ఖండిస్తూ రాష్ట్రంలోని 11 జిల్లాల జడ్పీ ఛైర్పర్సన్ లు బుధవారం నాడు ఖండించారు. ఆమెను పరామర్శించేందుకు పెడన మండలం కృష్ణాపురం లోని ఉప్పాల నివాసానికి చేరుకొని దాడి జరిగిన ఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ...ఒక బీసీ మహిళ అని చూడకుండా ఆమె పై రాళ్లతో దాడి చేయడం పట్ల సభ్య సమాజం సిగ్గుపడేలా ఉందని... ఈ దురదృష్టకరమైన దాడికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. కొంత మంది తెలుగుదేశం పార్టీ గుండాలతో రెండు గంటలపాటు కారుని నడిరోడ్డు పైన నిర్బంధించి కారుని తాళ్లతో కట్టేసి లాక్కెళుతు రాళ్ల దాడి చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. పట్టపగలు నడిరోడ్డు పైన ఇటువంటి ఘోరమైన దాడులు జరుగుతుంటే పోలీసు వ్యవస్థ ఏం చేస్తుందని...అసలు మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా లేదా ఉగ్రవాద రాజ్యంలో ఉన్నామా అని వారు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ అధికారం లోకి వచ్చినప్పటి నుంచి ఏడాది కాలంలో రాష్ట్రంలో ఎన్నో అక్రమాలు అన్యాయాలు దాడులు జరుగుతున్నప్పటికీ అధికార పార్టీ స్పందించకపోవడం సిగ్గుచేటని వారు విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ నాయకులు, కార్యకర్తల పైన జరుగుతున్న దాడులపై న్యాయస్థానాలు దృష్టి పెట్టి దాడి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఒక మహిళను రెండు గంటలపాటు కారులో నిర్బంధించి దాడి చేయడం అనేది యావత్తు మహిళ తలదించుకునేలా ఉందని మండిపడ్డారు. ఇలాంటి దాడులు జరుగుతుంటే చూస్తూ ఉండే ప్రసక్తే లేదని దాడికి ప్రతిదాడి ఓటు



రూపంలో ప్రజలు మీకు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందంటూ వారు హెచ్చరించారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు భద్రత భరోసా ఉండేదని... వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళలను గౌరవిస్తూ వారికి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేసిన ఏకైక వ్యక్తి ఒక్క జగన్మోహన్ రెడ్డి అని వారు అని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని, మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయని వారు స్పష్టం చేశారు. జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక పై జరిగిన దాడిని ఖండిస్తూ వారి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఉధృతం చేస్తామని వారు డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో దళితులపై దాడులు పెరుగుతున్నాయి - ఆర్పీఐ అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి



**విజయవాడ,జూలై 16 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో దళితులపై దాడులు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టి దళితులకు రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి దేవీప్రసాద్ అన్నారు. విజయవాడలోని ఆర్పీఐ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ ఉప్పులేటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితుల మధ్య అంతరాలు పెంచి దాడులకు ఉసిగొల్పుతోందని అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం దళితులలో ఒక ఉపకులానికి మద్దతు ఇస్తూ మరో ఉపకులం వారిపై దాడులు చేయిస్తోందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలం ఆరవల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ పెద్దల అండతో మాదిగ యువకులు మాలలపై దాడిచేసి ఐదుగురు మాల యువకులను హింసకు గురిచేశారని అన్నారు. పోలీసులు నామమాత్రపు పెట్టి దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే కృష్ణా జిల్లా గన్నవరం మండలం జక్కులనెక్కలం గ్రామంలో కూడా మాలలపై మాదిగలను రెచ్చగొట్టి ఘర్షణకు పాల్పడ్డారని డాక్టర్ ఉప్పులేటి ఆరోపించారు. ఈ దాడులన్నీ రాష్ట్ర ప్రభుత్వమే చేయిస్తోందని ఆరోపించారు. అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇలాంటి దాడులు జరగడం ఆశ్చర్యంగా ఉందన్నారు. అలాగే గుంటూరు జిల్లా తెనాలిలో ఇద్దరు దళిత యువకులు, ఒక మైనార్టీ యువకుణ్ణి పోలీసులు పబ్లిక్కుగా రోడ్డుపైనే కొట్టడం సహించరాని విషయం అన్నారు. ఆ యువకులపై తప్పుడు కేసులు బనాయించారని ఆయన ఆరోపించారు. గుంటూరు జిల్లాలోనే కొల్లిపరమండలం తుమ్ములూరు గ్రామంలో పెరికెల మధు అనే 33 యేళ్ళ దళితుడు ఆత్మహత్యకు పాల్పడేలా ప్రోత్సహించారని ఆరోపించారు. గాయం శివారెడ్డి అనే వ్యక్తి దగ్గర మధు రూ 50 వేలు వడ్డీకి తీసుకున్నాడని, అతను వడ్డీ, అసలు చెల్లించినా తప్పుడు లెక్కలు చూపి శివారెడ్డి వేధించడంతో మధు ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. గుంటూరు జిల్లా యనమదల గ్రామానికి చెందిన దళితులు ఎమెల్ల శరత్ బాబు, ఎమెల్ల రామస్వామిలపై ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ నాయకుడు గింజుపల్లి వెంకటేశ్వర రావు అనుచరులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని డాక్టర్ ఉప్పులేటి ఆరోపించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కుప్పంలో ఒక దళిత మహిళను చెట్టుకు కట్టేసి కొట్టినసంగతి కూడా ఆయన గుర్తు చేస్తూ దళితులపై దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే దళితులకు రక్షణ లేదంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించవచ్చన్నారు.

**నియామకాలు..** ఆర్పీఐ విభాగాల్లో వివిధ స్థాయిల్లో పలువురు వ్యక్తులను నియమిస్తూ డాక్టర్ దేవీప్రసాద్ ప్రకటన చేశారు. ఆర్పీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జి రామారావు, బండి కనక వరప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామాంజనేయులు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కూకట్లపల్లి ప్రసాద్ మరియు పిల్లి రాజులను నియమించారు. కనకవల్లి వినయబాబును గుంటూరు జిల్లా ఆర్పీఐ కోఆర్డినేటర్ గా, ప్రదీప్ బొనిగల ను గుంటూరు జిల్లా అధ్యక్షునిగా, నల్లపు నీలాంబరం ను గుంటూరు నగర శాఖ అధ్యక్షునిగా, కలా మహర్ ను రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షునిగా, అరుణ్ కుమార్ ను సోషల్ మీడియా విభాగం అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే చింతపల్లి నాగరాజును కృష్ణా జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా నియమించారు. గుంటూరుకు చెందిన జమ్మి సాల్మన్ ను తాడికొండ నియోజకవర్గ ఇంచార్జిగా నియమించుతూ డాక్టర్ ఉప్పులేటి ప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు.

# కెమి కిల్స్..!

**కెజివై ఆర్ అండ్ బి రహదారి పక్కన రసాయన వ్యర్థాలు**

- రసాయన వ్యర్థాల నుంచి భయంకరమైన దుర్వాసన
- ప్రజలకు ప్రాణ సంకటకంగా మారిన రసాయన వ్యర్థాలు
- రసాయన వ్యర్థాలతో పంట పొలాలు బీడు భూములుగా మారే అవకాశం





> రోడ్ల పక్కన రసాయన వ్యర్థాలను పారపోయడం వల్ల ప్రజారోగ్యం మరియు పర్యావరణానికి హాని కలుగుతుంది.కెమికల్ ఫ్యాక్టరీల నుంచి విడుదలయ్యే రసాయన వ్యర్థాల ను ఫ్యాక్టరీ యజమానులు ట్యాంకర్లలో నింపి రాత్రివేళ గుట్టుచప్పుడు కాకుండా రహదారుల పక్కన కాలువలు, చెరువులలో వదులుతున్నారు. దీంతో ఆ రహదారిపై నిత్యం ప్రయాణించే వాహన చోదకులు, ప్రయాణికులు, వ్యవసాయ పనులు నిమిత్తం పొలాల్లోకి వచ్చే రైతులు భరించలేని దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రజారోగ్యానికి హానికరంగా ఉన్న రసాయన వ్యర్థాలను రోడ్డు పక్కన ఎక్కడపడితే అక్కడ పడపోసే వారిపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి.వివరాలలోకి వెళితే.....





**జి.కొండూరు,జూలై 16 (వార్తాప్రభ) :** కెమికల్ కంపెనీ యాజమాన్యం రాత్రివేళ ట్యాంకర్లలో రసాయన వ్యర్థాలను తెచ్చి కేజీవై(కందులపాడుజి.కొండూరు-ఎర్రుపాలెం) రహదారిలో అత్కూరు -హెచ్.ముత్యాలంపాడు గ్రామాల మధ్యలో రహదారి పక్కన పంట కాలువల్లో పడబోసి వెళుతున్నారు.దీంతో పర్యావరణ కాలుష్యం ఏర్పడడంతో పాటు వ్యర్థాలు కలిసిన కాల్వలో నీటిని పశువులు తాగి అనారోగ్యం పాలవుతున్నాయి.కెమికల్ వాటర్ పడబోసిన చోట పచ్చగడ్డి మాడి మసైపోతోంది. పంట కాలువల పక్కన ఉన్న వ్యవసాయ భూములు సారం కోల్పోయి బీడు భూములుగా మారే అవకాశం ఉందని రైతులు గగ్గోలు పెడుతు న్నారు.అయితే ఈ దారుణానికి ఒడిగడుతున్నది ఎవరో అర్థం కాకుండా ఉంది.అయితే సమీప కొండపల్లి ఐడిఏ లోని కెమికల్ ఫ్యాక్టరీలే ఈ దారుణానికి పాల్పడుతున్నాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**నిఘా పెడితేనే...** ట్యాంకర్ల నుంచి రసాయన వ్యర్థాలను తెచ్చి ఈ ప్రాంతంలో పడబోస్తుంది ఎవరో తెలియాలంటే నిఘా పెట్టాల్సిందేనని స్థానికులు వాపోతున్నారు. లేదంటే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానిక ప్రజలు వెల్లడించారు.

# వైసిపి నేత కన్నమాల శామ్యూల్ ను శాలువాతో సత్కరించిన రాష్ట్ర వై.సి.పి.నాయకులు



**పెనుగంచిప్రోలు, జూలై 16 (వార్తాప్రభ) :** గుంటూరు జిల్లా వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో జిల్లా అధ్యక్షులు మరియు మాజీ భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు అంబటి రాంబాబు, మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు పార్లమెంటరి పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, గుంటూరు జిల్లా ఎస్సీ విభాగ అధ్యక్షులు గడ్డాటి సునీల్ కుమార్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కొరటిపాటి ప్రేమ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా బుధవారం కలిసి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మరియు ఉమ్మడి గుంటూరు జిల్లాల ఎస్.సి. విభాగం పరిశీలికుడు కన్నమాల శామ్యూల్ ను సత్కరించారు. మాజీ ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్ఫూర్తితో రాష్ట్ర ఎస్సీ విభాగ అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు చే నియమితులైన కన్నమాల శామ్యూల్ కీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అనుబంధ విభాగాలు నాయకులు పాల్గొని గుంటూరు పల్నాడు ఉమ్మడి జిల్లాలు ఎస్సీ విభాగ పరిశీలకులుగా నియమితులై మొదటిసారిగా గుంటూరు జిల్లా ఆఫీసుకు విచ్చేసిన కన్నమాల శామ్యూల్ ని పెద్దలు శాలువాతో సత్కరించి తదుపరి పెద్దలు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ విధివిధానాల గురించి పార్టీ ప్రతిష్ట గురించి ఎస్సీ అనుబంధ విభాగాల్లో చురుగ్గా పనిచేస్తే రాబోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తేవడానికి అందరు సమిష్టిగా కష్టపడాలని గుర్తు జేశారు.కన్నమాల శామ్యూల్ పెనుగంచిప్రోలు మండలం లోని తోట చర్ల గ్రామం లో ఒక పేద దళిత కుటుంబం లో పుట్టి ఈ స్థాయికి రావటానికి ఎంతో కష్టపడ్డారు. అతను రాజకీయజీవితం మొదలైన దగ్గరనుంచి కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏ పార్టీ మారకుండా రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్ని, రాజశేఖర్ రెడ్డి ని, జగన్మోహనరెడ్డి ని నమ్ముకొని ఒకే పార్టీలో ఉండటం వల్లనే వారికి ఈరోజు ఈ గుర్తింపు వచ్చింది. కష్టపడ్డ వారికి తప్పనిసరిగా అధికారం వచ్చిన తర్వాత పార్టీ మిమ్మల్ని మ-ఖ్యంగా గుర్తుపెట్టుకుంటుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొని గుంటూరు పల్నాడు ఉమ్మడి జిల్లాలకు ఎస్సి విభాగ పరిశీలనగా వచ్చిన కన్నమాల శామ్యూల్ కి శుభాకాంక్షలు తెలియజేశారు..

# ఎరువులు మరియు విత్తనాలు షాపులపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆకస్మిక దాడులు



**విస్సన్నపేట,జూలై 16 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఎరువులు మరియు విత్తనాల షాపులపై వ్యవసాయ శాఖ కమిషనరేట్, ఏ డి ఏ ఆర్ శశిధర్ రెడ్డి మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ ఏలూరు సిఐ సిహెచ్ రంజిత్ కుమార్ ఆకస్మిక దాడులు నిర్వహించారు. రికార్డులను పరిశీలించడం జరిగింది '0' ఫామ్స్ లేని ఎరువులు135.1 ఎం టి ఎస్ విలువ 31.20 లక్షలు మరియు ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేని పురుగుమందులు 240 లీటర్లు విలువ1.19 లక్షల అమ్మకాలు తాత్కాలికంగానూ, బయో స్టమ్యులెంట్స్ 352.28లీటర్లు విలువ 3.72 లక్షల అమ్మకాలను పూర్తిగా నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కే శశికళ, రెడ్డిగూడెం మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాసరావు,ఏఈవో ఉషారాణి, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుల్లో పని చేసే మసాల్చిల దినసరి వేతనం పెంపు

- రోజువారి వేతనం రూ. 300 నుంచి రూ. 570 కి పెంపు
- నెలలో 26 రోజులకు వర్తింపు
- రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

**అమరావతి,జూలై 16 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని వివిధ కోర్టులలో దినసరి వేతనంతో పనిచేస్తున్న మసాల్చీల దినసరి వేతనాన్ని రూ.300 నుండి రూ.570కి పెంచినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టుల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడం, చిన్న చిన్న సహాయక పనులు చేసే వారు (మసాల్చిలు గా పిలువ బడుతున్నారు) దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వేతన సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించినట్లు మంత్రి తెలిపారు.ఇప్పటివరకు రోజుకు ఇస్తున్న రూ.300 వేతనాన్ని రూ.570 కి పెంచడమే కాకుండా వేతనాన్ని నెలలో 26 రోజుల వరకు వర్తింపచేస్తున్నట్లు న్యాయ శాఖ మంత్రి ఫరూక్ తెలిపారు. మసాల్చీలు ఇకనుండి నెలకు దాదాపు రూ.14,820 వరకు వేతనం పొందుతారని వెల్లడించారు. రోజువారి వేతనం చెల్లింపు సమస్యను పరిష్కరించి వేతనాన్ని పెంచి నెలలో 26 రోజులకు వర్తింపజేయడం పట్ల మసాల్చీలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు మసాల్చి లు ధన్యవాదాలు తెలిపారు.

# క్షయ రహిత జిల్లా దిశగా అధికారుల కృషి అభినందనీయం

- ప్రజల్లో సరైన అవగాహనతోనే క్షయ వ్యాధికి కట్టడి
- విజయవాడలో కేంద్ర టీబీ డివిజన్ బృందం పర్యటన





**విజయవాడ, జూలై 16 (వార్తాప్రభ) :** క్షయ వ్యాధి నివారణ, నియంత్రణ పట్ల ప్రజల్లో సరైన అవగాహన కల్పించడంతో పాటు జిల్లా వైద్యాధికారులు, సిబ్బంది తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని సెంట్రల్ టీబీ డివిజన్ బృంద సభ్యులు పేర్కొన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ టీబీ డివిజన్ బృంద సభ్యులు బుధవారం విజయవాడలో పర్యటించారు. ఏపీఐఐసీ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. క్షయ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించడం, వ్యాధి నిర్ధారణ, వ్యాధిగ్రస్తులకు ఉచితంగా ఇచ్చే మందులు, వ్యాధి బారినపడకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అవగాహన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిద్ధార్థ వైద్య కళాశాలలోని సీడీఎస్టీ-టీబీ ల్యాబ్‌ను సందర్శించి అక్కడి సేవలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య పరీక్షల నిర్వహణ, సరైన చికిత్స, నిక్షయ్ పోషన్ యోజన పథకం ద్వారా వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర వివరాలను జిల్లా వైద్యాధికారులు కేంద్ర బృందానికి వివరించారు. నిక్షయ్ మిత్రల ద్వారా పౌష్టికాహార కిట్ల పంపిణీ వివరాలను తెలియజేశారు. ప్రతిగ్రామంలో పర్యటించి క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మెరుగైన చికిత్సను అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పర్యటనలో భాగంగా కేంద్ర బృంద సభ్యులు నిక్షయ్ మిత్రాలతో మాట్లాడారు. వాసవ్య మహిళా మండలి.. అపోలో టైర్స్ హెల్త్‌కేర్ సెంటర్ మద్దతుతో చికిత్స పొందుతున్న రోగులకు ఆహార కిట్లను పంపిణీ చేశారు. టీబీ చాంపియన్లతో సంభాషించి వారిని పతకాలతో సత్కరించారు. కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు డా. భావనీసింగ్ కుశ్వహ, డి.ధర్మారావు, గంగాధర్ దాస్‌తో పాటు రాష్ట్ర టీబీ అధికారి డా. టి.రమేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ జైహింద్ ను కలసిన శౌంరి నాగరాజు



**పెడన,జూలై 16 (వార్తాప్రభ) :** జాతీయ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ డా. అనిల్ జైహింద్ ను ఏపీ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం రాష్ట్ర చైర్మన్ శౌంరి నాగరాజులి కర్ణాటకలో జరిగిన డెలికేట్ ఓబీసీ కౌన్సిల్ సమావేశంలో బుధవారం కలిశారు. రాష్ట్ర ఓబీసీ విభాగం అభివృద్ధిపై వివరించారు. ఈ సందర్భంగా శౌంరి నాగరాజు మాట్లాడుతూ ఈనెల జూలై 25 నేషనల్ ఓబీసీ డెలిగేట్ ప్రోగ్రాం ఢిల్లీలో నిర్వహించనున్న నేపథ్యంలో ఏపీ నుండి అన్ని జిల్లాల ఓబీసీ విభాగాల చైర్మన్లు అందరూ హాజరవుతారని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా 26 జిల్లాల ఓబీసీ చైర్మన్లు 100 నియోజకవర్గాల ఓబీసీ చైర్మన్లను నియమించిన ఘనత పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి చెందుతుందన్నారు. వైఎస్ షర్మిల నాయకత్వంలో ఓబీసీ విభాగం పటిష్టంగా ముందుకెళ్తుందని రాష్ట్రవ్యాప్తంగా ఓబీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రయత్నాలను ప్రశంసిస్తూ నేషనల్ ఓబీసీ చైర్మన్ డా. అనిల్ జైహింద్ శౌంరి నాగరాజు ఏపీ ఓబీసీ విభాగానికి అభినందనలు తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188